
RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 24, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 25 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







# ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ...

## లిఖితపూర్వక హామీకి జేఏసీ నేతల డిమాండ్

★ సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, లక్ష్మణ్

★ శంకర్ గౌడ్ మృతిపట్ల మంత్రులు, జేఏసీ నేతల సంతాపం

★ 29 అంశాలకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపిన మంత్రులు

★ మూడు అంశాలపై అధ్యయనం చేయాలన్న మంత్రులు



హైదరాబాద్: తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, మిగతా.. 2లో

# మహిళా బిల్లును అడ్డుకున్న ఇండియా కూటమిపై నిరసనలు చేపట్టాలి



- ఈ నెల 30లోగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఆందోళనలు చేయాలని ఆదేశం
- 'స్త్రీ శక్తి' పేరుతో సదస్సులు నిర్వహించి వాస్తవాలు వివరించాలని సూచన
- డీలిమిటేషన్ సాకుతో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే బిల్లును అడ్డుకున్నాయని ఆరోపణ
- ఎన్డీఏ మహిళా పక్షపాతి అని.. ఇండియా కూటమి మహిళా వ్యతిరేకి అని వ్యాఖ్య

అఅమరావతి: పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి పక్షాలు 2లో

# మొదటి దశలో 110 స్థానాలను గెలుస్తాం

మమత దిగిపోయే సమయం వచ్చింది..

బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తుంది: అమిత్ షా

బెంగాల్ ప్రజలు తమ భవిష్యత్తును తొలి దశలోనే నిర్ణయించుకున్నారని వెల్లడి

బీజేపీ నుంచి బెంగాలీయే ముఖ్యమంత్రి అవుతారని స్పష్టీకరణ



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని కేంద్రమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మొదటి దశలో 152 స్థానాలకు పోలింగ్ జరిగిందని, ఇందులో 110కి పైగా స్థానాలను తాము గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కోల్‌కతాలో జరిగిన విలేకరుల మిగతా.. 2లో

# హుగ్లీ నదిలో ప్రధాని నరేంద్ర మోదీ పడవ ప్రయాణం

పడవ నడిపేవారితో, మార్నింగ్ వాక్ చేసే వారితో ముచ్చటించిన మోదీ



కెమెరా చేతబట్టి నది అందాలను క్లిక్‌మనిపించిన మోదీ

బీజేపీని గెలిపిస్తే ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్న మోదీ

2లో

# గూండాలకు దాక్కోవడానికి బెంగాల్‌లో ఎక్కడా చోటు దొరకదు

## తృణమూల్ కాంగ్రెస్ మహిళా వ్యతిరేకి అని ఆరోపణ

- బెంగాల్ తొలి దశ పోలింగ్‌లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొన్నారన్న మోదీ
- బీజేపీ ప్రభుత్వం వచ్చాక టీఎంసీ దౌర్జన్యానికి సంబంధించిన ఫైల్స్ బయటకు తీస్తామన్న మోదీ
- మే 4 ఫలితాల తర్వాత టీఎంసీ గూండాలకు దాక్కోవడానికి చోటు దొరకదు



ఢిల్లీ: మే 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీ గూండాలకు దాక్కోవడానికి బెంగాల్‌లో ఎక్కడా చోటు దొరకదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మిగతా.. 2లో

# ఫేక్ వీడియోలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



2లో

- సీఎం హామీపై దుష్ప్రచారం.. ఫేక్ వీడియోలపై మంత్రి లోకేష్ సీరియస్ వార్నింగ్
- సీఎం చంద్రబాబు హామీపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం
- తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి నారా లోకేష్
- బ్యాటరీ ఆటో హామీపై అసలు వాస్తవాలను వెల్లడించిన ప్రభుత్వం

# శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు.. రేవంత్ సర్కార్ చేసిన హత్య



2లో

- ఈ ఉదయం మృతి చెందిన శంకర్ గౌడ్
- పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు అనుమతించకపోవడం దుర్మార్గమన్న కేటీఆర్
- అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్: నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో

# గాలి పీల్చుకోవడానికి రాలేదు.. ఎవర్ని కలిశానో చెప్పను

## సస్పెన్స్‌లో డీకే ఢిల్లీ పర్యటన

ఢిల్లీ పర్యటనలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

పార్టీ పెద్దలతో భేటీ వివరాలు చెప్పేందుకు నిరాకరణ

కర్ణాటక కాంగ్రెస్‌లో అసంతృప్తి వార్తల నడుమ ప్రాధాన్యం సంతరించుకున్న పర్యటన



# రాజకీయ పోరాటాలు చేశాను కానీ నేరగాళ్లతో పోరాడటం కొత్తగా ఉంది

★ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణ శిబిరానికి హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు

★ దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతాలను ప్రస్తావిస్తూ క్యాడర్‌ను అప్రమత్తం చేసిన సీఎం


అమరావతి: "నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను కానీ, నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి రావడం నాకు కూడా కొత్తగానే ఉంది" అంటూ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాలపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీని ఒక 'కిల్లర్ పార్టీ'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని మిగతా.. 2లో

# అది రాజకీయ ప్రతీకారమే.. కోర్టు తీర్పు ప్రభుత్వానికి ఒక హెచ్చరిక: సబితా ఇంద్రారెడ్డి



2లో

- రైతుల కోసమే కేసీఆర్ కాళేశ్వరం నిర్మించారన్న సబిత
- ప్రభుత్వం రాజకీయ ప్రతీకారంతో అక్రమ కేసులు పెడుతోందని విమర్శ
- కాళేశ్వరం ప్రాజెక్టును బలహీనపరచాలని చూస్తోందని మండిపాటు






## ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయండి. ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్, ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు లు మాట్లాడుతూ మూడు రోజుల నుంచి మండుటెండలో సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు అందరికీ విప్లవి వందనాలు తెలియజేస్తూ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య పట్ల విచారణ వ్యక్తం చేశారు.ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి డిమాండ్లను నెరవేర్చుకుందామని సూచించారు.ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల డిమాండ్లన్నింటిని ఒప్పుకోవాలని.తద్వారా సమ్మెకు ముగింపు పలకాలని సూచించారు. అదేవిధంగా మహేశ్వరం డిపో సమ్మె చేస్తున్న కార్మికులకు తక్షణం టెంటు వేసుకుని అనుమతిని పోలీస్ శాఖ ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వారికి అనుమతి ఇవ్వాలని ఏఐటీయూసీ నాయకత్వం అధికారులకు కోరడం జరిగింది. ఎండలో సమ్మె చేస్తున్న కార్మికులు అస్తవ్యస్తకు గురైన ఐలయ్య దేశలను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం వెంటనే కార్మికుల నాయకులతో చర్చలు జరిపి ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఆర్టీసీ కార్మికులకు భరోసా ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొమగల రాజు దేవేంద్ర గౌడ్ గణేష్, పెయింటిష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.బీ దత్తు నాయక్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

## మహేశ్వరం డిపో వద్ద మూడవ రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె = కార్మికులకు న్యాయం జరిగేదాకా బిజెపి ఊరుకోదు శ్రీరాములు యాదవ్

**నర్సంపేట డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించిన శ్రీరాములు యాదవ్**

**మూడవ రోజు కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె = మద్దతుగా బిజెపి నాయకులు**




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 24:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం డిపోలో బిజెపి నాయకులు నర్సంపేట డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళాలు అర్పించి....అనంతరం ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలపటం జరిగింది.....ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని......ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని వీడాలి. శంకర్ గౌడ్ మరణానికి బాధ్యత వహిస్తూ, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి. లేని పక్షాన.. గత ప్రభుత్వానికి పట్టిన గతే మీకు పడుతుంది. ఇప్పటికైనా చర్చలు జరిపి, కార్మికులకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలని లేనిపక్షనా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ధర్నాలు చేపడుతుందని..... ఆర్టీసీ కార్మికులకు న్యాయం జరిగేదాకా బిజెపి ఊరుకోదని.... ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది...ఈ యొక్క కార్యక్రమంలో .. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,జాతీయ కిసాన్ మోర్చా నాయకులు బసవ పాపయ్య గౌడ్.. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, బీజేపీ జిల్లా నాయకులు మిద్దె సుదర్శన్ రెడ్డి , అనంతయ్య గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ మధు, ఎస్టి మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్యనాయక్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుదర్శన్ యాదవ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ , మాజీ సర్పంచ్ కాసుల సురేష్ ఓబీసీ మండల అధ్యక్షులు రఘువీర్,కిమోర్చ మండల అధ్యక్షుడు ఎర్ర పాండు, ఎస్టి మోర్చా జిల్లా నాయకులు పాండు నాయక్,జి రాజు , ఆర్టీసీ జేఏసీ నాయకులు కార్మికులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

## స్వర్ణ భారత్ ట్రస్ట్ ముచింతల్ లో డైరీ ఫార్మింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఉచిత శిక్షణ శిబిరం

**సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా మాట్లాడుతూ..యూనియన్ ఆర్ సి టి, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మరియు స్వర్ణ భారత్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న డైరీ ఫార్మింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2026 ఏప్రిల్ 27 వ తేదీ నుండి ప్రారంభమవుతుందని 12 రోజులు ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలియజేయడం మాకు ఆనందంగా ఉంది.ఈ కోర్సులో పాల్గొనే వారికి క్రింది అంశాలపై సమగ్ర శిక్షణ అందించబడుతుంది:పాడి పరిశ్రమ అభివృద్ధి పశువులలో వచ్చే వ్యాధులు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంచి పశువులను ఎంచుకునే విధానం అధిక నాణ్యత గల పాల దిగుబడి కోసం తీసుకోవాల్సిన చర్యలు, దూడల సంరక్షణ, పశువులకు సరైన పోషకాహారం ఇవ్వడం పశు వుల వ్యర్థాల నుంచి కంపోస్ట్ తయారీసేంద్రియ వ్యవసాయం పై అవగాహన ఈ ట్రైనింగ్ మొత్తం 12 రోజుల పాటు నిపుణుల సమక్షంలో నిర్వహించబడుతుంది. కోర్సు ముగిసిన తర్వాత పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ అందజేయబడుతుంది. ఈ సర్టిఫికెట్ ఆధారంగా పిఎంఈజీపి లోన్ పొందేందుకు అర్హత లభిస్తుంది. ముఖ్యంగా, ప్రభుత్వం 35% సబ్సిడీతో స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహిస్తోంది.ఈ అవకాశాన్ని గ్రామీణ యువత వినియోగించుకొని, మంచి స్థిరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.సమర్పించవలసిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, రేషన్ కార్డు జిరాక్స్ కాపీ, పదవ తరగతి మెమో జిరాక్స్ ,నాలుగు పాస్పోర్ట్ సైజు ఫోటోస్, సమర్పించవలెను వయోపరిమితి 18 సంవత్సరాలు నిండి మరియు 50 సంవత్సరాలు లోపు ఉండవలెను.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:-ఠి 93914 87797, కోఆర్డినేటర్ డైరీ ఫార్మింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఉచిత శిక్షణ శిబిరం ఇట్లుసొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా

## గ్రామ స్వరాజమే దేశానికి బలం సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో.. సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్, వార్డు సభ్యులు తిరుమలి యాదయ్య, బొజ్జం మల్లేష్, శివకుమార్, మంగ రాధిక, గ్రామ పెద్దలు బక్కని రవి మాదిగ మహేందర్, అశోక్, రాజు, నవీన్, రాఘవేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: తన సిఫార్సు మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం పంపిణీ చేశారు. ఈ మేరకు ఖమ్మం బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ. 8.50 లక్షల విలువైన చెక్కులను 19 మంది బాధితులకు అందజేశారు. మరో ఇద్దరికి ముందస్తు ఆపరేషన్ నిమిత్తం మంజూరైన రూ. 4 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పలు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది, కోలుకున్న బాదితులను పరామర్శించి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మధిర మున్సిపల్ కౌన్సిలర్ వెన్నంశెట్టి అప్పారావు, మధిర పట్టణ బీఆర్ఎస్ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాసా రామారావు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లేడిపోయిన గోపాలరావు, పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వద్దే వద్దు బలిదానాలొద్దు స్టీరింగ్ పట్టే డ్రైవరన్నా



టికెట్లు కొట్టే కండక్టరన్నా ఎందుకీ బలవన్మరణాలు మరెందుకోయీ దారుణాలు వద్దే వద్దు గుండె చెదరనీకు దేనికీ జంకబోకు లొంగిపోకుకుంగిపోయి చావు కోరుకోకు నీ వాళ్లను వీధి పాల్జేయకు జీవించి సాధించు సోదరా నీ హక్కులన్ని దక్కేవరకు ఈ పోరాటం అసలాపొద్దు పోరాడితే నీదేనోయీ రేపటి విజయాల బంగారు తొలిపొద్దు

– విద్యాసాగర్, ఖమ్మం

## సమన్వయకర్తలుగా మనవాళ్లు



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ప్రతిష్టాత్మక యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ సమన్వయకర్తలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులు నియమించబడ్డారు.తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్తగా ఏన్కూర్ కు చెందిన ఇసనపల్లి నగేష్ ఎంపికయ్యారు.స్వరమధురిమ కల్చరల్స్ అధ్యక్షులుగా కూడా ఈయన వ్యవహరిస్తున్నారు.ఖమ్మం జిల్లా సమన్వయకర్త గా గాయని ఎస్కే కీర్తన నియమించబడ్డారు.గురువారం హైదరాబాద్ లోని సరేగా స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన నియామక పత్రాలను తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా అందుకున్నారు. సినీ నటుడు బాబూమోహన్ కూడా ఇందులో పాల్గొన్నారు.

## రేపు ‘మధురిమ‘ స్వరవల్లరి

**– 111 సినీ గీతాలతో అలరించనున్న గాయని కీర్తన**

**– 12 గంటలపాటు పాటల ప్రియులకు వీనుల విందు**



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: స్వర మధురిమ కల్చరల్స్ సమర్పణలో ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రంలో 12 గంటల దీర్ఘ గానవల్లరి నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షుడు ఇసనపల్లి నగేష్ తెలిపారు.గాయని ఎస్కే కీర్తన111 సినీ గీతాలు ఆలపించి రికార్డు నెలకొల్పనున్నారని, 12 గంటలపాటు పాటల ప్రేమికులకు వీనుల విందు చేయనున్నారని పేర్కొన్నారు.ఠి3:35ూవీ, 4/24/2026ఠి +91 90004 38426: ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఇంఛార్జ్ తుంబూరు దయాకరరెడ్డి,వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ జాతీయ ముఖ్య సమన్వయకర్త బింగి నరేంద్రగౌడ్,గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త వంజా మాలతినాయుడు,యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ జాతీయ సమన్వయకర్త,సంచాలకులు సిమ్సన్ ఎ వరిగంజి,జూనపూడి రవివర్మ పాల్గొంటారని వివరించారు.

## ఆర్టీసీ ఆస్తులు ‘మెగా‘ పరం చేయడం దుర్మార్గం

**– ప్రైవేటీకరణ కుట్రలు ఆపాలి**

**– కార్మికులకు బీజేపీ అండగా ఉంటుంది**

**– సమ్మె శిబిరంలో రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని బీజేపీ నాయకులు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తో కలసి ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు ఆయన స్వయంగా వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వాలు మారినా ఆర్టీసీ కార్మికుల తలరాతలు మారలేదని, సంస్థను ప్రైవేటీకరించే కుట్రలు ముమ్మరంగా సాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.1930ల నాటి నిజాం కాలం నుంచి అద్భుతమైన రవాణా వ్యవస్థగా, లాభాల్లో నడిచిన ఏకైక ప్రభుత్వ సంస్థ ఆర్టీసీ అని కొండా గుర్తుచేశారు. బంగారు గుడ్లు పెట్టే బాతు లాంటి ఆర్టీసీని గత కేసీఆర్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలన అంతమొందడంతో ఆర్టీసీ కష్టాలు తీరుతాయని కార్మికులతో పాటు తాము కూడా ఆశించామని, కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీని మరింత దిగజార్చుతోందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆర్టీసీ సమస్యలపై గొంతెత్తిన రేవంత్ రెడ్డి, జేఏసీ కోదండరామ్ లాంటి నాయకులు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు.హైదరాబాద్‌లోని మియాపూర్ బస్ డిపో వద్ద ఉన్న సుమారు 50 ఎకరాల విలువైన ఆర్టీసీ భూములను ఎలక్ట్రిక్ బస్సుల ఛార్జింగ్ స్టేషన్ల పేరుతో ప్రైవేట్ సంస్థ అయిన ‘మెగా‘ కృష్ణా రెడ్డికి అప్పగించడం దారుణమని ఆయన ధ్వజమెత్తారు. పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు కొనుగోలుకు రూ. 55 లక్షల భారీ సబ్సిడీ ఇస్తోందని, ఆ నిధులను ఉపయోగించి ఆర్టీసీయే స్వయంగా బస్సులను కొనుగోలు చేసి నడపాలి తప్ప, దాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం వెనుక ఆంతర్యమేమిటని నిలదీశారు. ఇతర రాష్ట్రాల్లో ఆర్టీసీలే ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నాయని గుర్తుచేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ పథకమని, దానికి సంబంధించిన పూర్తి ఆర్థిక భారాన్ని ప్రభుత్వమే భరించాలి తప్ప, ఆ ఖర్చును ఆర్టీసీ నెత్తిన రుద్దడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లాంటి వారు ఇక్కడే ఉన్నా.. ఆర్టీసీ కార్మికుల సమ్మెను, వారి సమస్యలను ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రయాణికుల ప్రాణాలను సురక్షితంగా గమ్యం చేర్చడం కోసం గుండెపోటు వచ్చినా స్టీరింగ్ వదలకుండా ప్రాణాలు అర్పించిన గొప్ప నిబద్ధత ఆర్టీసీ డ్రైవర్ల సొంతమని ఆయన కొనియాడారు. కార్మికులు అధైర్యపడవద్దని, వారు తమ న్యాయమైన డిమాండ్లు సాధించుకునే వరకు బీజేపీ అండగా నిలబడి పోరాడుతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, పార్టీ రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వరరావు ,రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి వాకదానీ పుల్లారావు యాదవ్, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, గుత్తా వెంకటేశ్వర్లు , వేరెల్లి రాజేష్ , రవి రాథోడ్, నకరికంటి వీరభద్రం,రవి గౌడ్ , ధనియాకుల వెంకటనారాయణ, ,బోయినపల్లి చంద్రశేఖర్ , బోయినపల్లి సురేష్, కందుల శ్రీకృష్ణ , గుత్తా వంశీ తదితరులు పాల్గొన్నారు. – ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యకు ముమ్మాటికీ ప్రభుత్వానిదే బాధ్యత

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యకు ముమ్మాటికీ ప్రభుత్వానిదే బాధ్యత

**సమ్మె సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలి బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకరరెడ్డి**



హైదరాబాద్, నేటి శుభోదయ :: ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విచారకరమని, ఈ విషాద ఘటనకు ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకరరెడ్డి ఆరోపించారు. ఈ సంఘటనపై శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పడితే, వారి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రాణనష్టాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నా పాలకులలో ఏమాత్రం చలనం లేకపోవడం వారి నిరంకుశ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మరోవైపు, కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని, సామాన్య ప్రజానీకం అడుగడుగునా తీవ్ర అవస్థలు ఎదుర్కొంటోందని పొంగులేటి ఆందోళన వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం లేక, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సరిగా లేకపోవడంతో బస్టేషన్లలో ప్రయాణికులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పసిపిల్లలతో ప్రయాణించే తల్లులు, వృద్ధులు, మహిళలు గంటల తరబడి బస్టాండ్లలో పడిగాపులు కాస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు. ఒకపక్క గమ్యస్థానాలకు చేరుకోలేక, మరోపక్క ప్రైవేటు వాహనాల దోపిడీతో సామాన్యుల జేబులకు చిల్లులు పడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణమన్నారు. ప్రజల కష్టాలను చూసైనా పాలకుల గుండె కరగకపోవడం శోచనీయమని ఆయన వ్యాఖ్యానించారు.ప్రభుత్వం ఇకనైనా తన మొండి పట్టింపులను పక్కనపెట్టి వాస్తవ పరిస్థితులను గ్రహించాలని పొంగులేటి సుధాకరరెడ్డి హితవు పలికారు. ఆర్టీసీ కార్మికులతో తక్షణమే చర్చలు జరిపి, నెలకొన్న ప్రతిష్టంభనకు సత్వరమే ఒక ముగింపు పలకాలని అన్నారు. కార్మికులు మనోధైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యల వంటి కఠిన నిర్ణయాలు తీసుకోకుండా భరోసా కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. వెంటనే ఆర్టీసీ సమ్మె సమస్యకు పరిష్కారం చూపి, అటు కార్మికుల ప్రాణాలను కాపాడటంతో పాటు, ఇటు సామాన్య ప్రజానీకానికి రవాణా కష్టాలను దూరం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ కార్మికులను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ

**మహేశ్వరం డిపో ఎదుట సమ్మెలో సృహ కోల్పోయిన కార్మికులను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 24:) రంగారెడ్డిజిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్ద గత మూడు రోజుల నుండి సమ్మె నిర్వహిస్తున్న సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలపడం జరిగింది అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన టెంటు తీసివేయడంతో.. కార్మికులు సృహ కోల్పోవడంతో.. వారిని వెంటనే హాస్పిటల్ కి తరలించడం జరిగింది హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది ఎర్ర గణేష్ మాదిగ మహేశ్వరం మండల్ అధ్యక్షులు. మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికులకు హామీలు ఇవ్వడం జరిగిందో హామీలు నెరవేర్చేంతవరకు ఎమ్మార్పీఎస్ తరపున అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు ఎర్ర గణేష్ మాదిగ మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్

## ఎం.ఆర్. క్యాచ్-అప్ వ్యాక్సినేషన్ కార్యక్రమం

**– మీజిల్స్‌రుబెల్లా టీకా కార్యక్రమం – మొదటి విడత తేదీల ప్రకటన**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో మీజిల్స్‌రుబెల్లా టీకా కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం సాధారణ టీకా కార్యక్రమంలో తప్పిపోయిన లేదా మధ్యలో నిలిచిపోయిన చిన్నారులు, గర్భిణీలను గుర్తించి, వారికి పూర్తి రక్షణ కల్పించడం. మొదటి విడత తేదీలు (తప్పనిసరిగా గమనించండి):ఏప్రిల్ 27, 28, 29, 30, మే 1, 2, 4 2026, రెండవ రౌండ్ జూలైలో 20-7-26 నుండి 27-7-26 వరకు, మూడవ రౌండ్ అక్టోబర్‌లో 12-10-26 నుండి 19-10-26వరకు. ఈ తేదీలలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పట్టణ పేదవాడలు, వలస కార్మికుల ప్రాంతాలు, నిర్మాణ ప్రదేశాలలో ప్రత్యేక టీకా శిబిరాలు నిర్వహించబడతాయి.కార్యక్రమ ముఖ్యాంశాలు:ఇంటింటి సర్వే ద్వారా టీకాలు మిస్ అయిన పిల్లలు, గర్భిణీల గుర్తింపు, అన్ని టీకా కేంద్రాలలో సరిపడా టీకాల అందుబాటు, ఆశా, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల సమీకరణ టీకాల నమోదు, పర్యవేక్షణకు ప్రత్యేక విధానం, తక్కువ టీకా శాతం ఉన్న, ప్రమాద ప్రాంతాలలో ప్రత్యేక శిబిరాలు, పట్టణ పేదవాడలు, వలస కార్మికులకు సాయంత్రం టీకా సేవలుజ్వరం, చర్మంపై దద్దుర్లు ఉన్న కేసులపై ప్రత్యేక నిఘా, టీకాతో పాటు విటమిన్-ఏ పంపిణీ చేయాలని నిర్ణయించారు. ప్రజలకు విజ్ఞప్తి:జిల్లాలోని తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లలు టీకాలు మిస్ అయి ఉంటే తప్పనిసరిగా సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి టీకాలు వేయించాలి. ఈ టీకాలు పూర్తిగా ఉచితం, సురక్షితం. ప్రతి చిన్నారి సంపూర్ణ రక్షణ” ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రజలందరూ సహకరించవలసిందిగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి రామారావు కోరారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు మాజీ సర్పంచ్ జెన్నపల్లి యాదయ్య



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మగుడా గ్రామంలో.. గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ...



కీర్తిశేషులు అయినటువంటి జెన్నపల్లి చంద్రయ్య అక్కమ్మ గారి జ్ఞాపకార్థం, మాజీ సర్పంచ్ జెన్నపల్లి యాదయ్య చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ, ఉప సర్పంచ్ డి దయాకర్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ సెక్రెటరీ, గ్రామ ప్రజలు మహిళలు, నాయకులు పాల్గొన్నారు

# కాలవ చుట్టూ భద్రత ఏర్పాట్లు

**పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలో 6, 9 వార్డుల నందు గల ఇందిరమ్మ కాలనీ వాసుల యొక్క చిన్న పిల్లలుకు ఎన్ఎస్పి కాలువ లో పడిపోయే ప్రమాదం ఉన్నందున ముందస్తుగా గుర్తించి కాలువకు ఆనుకొని ఫెన్సింగ్ ఏర్పాటు కొరకు ఎస్టిమేషన్స్ వేయించారు. అనంతరం పరిసరాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను మున్సిపల్ సిబ్బందికి తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, డాక్టర్స్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మున్సిపల్ మున్సిపల్ ఏఈ శ్రీమాన్య, సానిటరీ ఇన్స్పెక్టర్ గుగులోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కంఫర్ట్ యాడ్ ప్రారంభించిన కొత్తూరు ఎంపీడీవో

**కొత్తూరు ఎంపీడీవో అరుంధతి,**

**సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో కంపోర్డ్ యార్డ్ ప్రారంభం,**




,షాద్ నగర్ షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి, ఏప్రిల్ 24:99 ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త ఆధ్వర్యంలో కంఫర్ట్ యాడ్ ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో అరుంధతి విచ్చేశారు గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో అరుంధతి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు కంఫర్ట్ యాడ్ ద్వారా గ్రామ ప్రజలకు శుభ్రత ఆరోగ్యం సౌకర్యాల పరంగా మెరుగుదల కలుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మీసాల ఆరోగ్యం,వార్డు సభ్యులు శివ చారి,గట్టు లక్ష్మి చంద్రయ్య,మోడీ వినోద దర్శన్, మైలారం శ్రీదేవి దయానంద్, పెండ్లిమడుగు అరవింద్ గౌడ్,గుండు జ్ఞానేశ్వర్,మైలారం దేవేందర్,మీసాల స్వప్న సదానందం,గ్రామ కార్యదర్శి, దీపిక, వాటర్ మాన్ కృష్ణ, కారోబార్ రాజు,పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# కార్మికుల డిమాండ్లను నెరవేర్చకుంటే ఉద్యమం తప్పదు

**– సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు హెచ్చరిక**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆర్టీసీ కార్మికులు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుంటే మరో ఉద్యమం తప్పదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుడు కోలా శంకర్ గౌడ్ మృతికి నిరసనగా సమ్మెలో మూడవరోజు శుక్రవారం నోటికి నల్ల రిబ్బన్ కట్టుకుని బస్ డిపో నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మానవహారం చేపట్టి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి కోలా శంకర్ గౌడ్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కార్మికులు ఇప్పటికి ఇప్పుడే అనుకుని సమ్మె నోటీసు ఇవ్వలేదని, 41 రోజుల క్రితమే సమ్మె నోటీసు ఇచ్చారన్నారు. సమ్మె ప్రారంభించడానికి ముందు కార్మిక సంఘాలతో చర్చలు జరిపిన మంత్రులు మరో నాలుగు వారాలు సమయం కావాలని కోరటం సమంజసం కాదన్నారు. వీరు పెట్టిన డిమాండ్స్ కూడా కొత్తవేమీ కాదనీ గత మూడు సంవత్సరాల నుండి యాజమాన్యం, కార్మికులు, ప్రజల మధ్య నలుగుతున్న డిమాండ్లేన్నారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించకుండా దొంగ దారిన బస్సులు నడపాలని చూసినప్పుడు కొంతమంది కార్మికులు నిస్సాయతకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఎవరు నిరాశ చెందవద్దని పోరాడి సాధించుకోవాలే కానీ ఆత్మహత్యలు పరిష్కారం కాదన్నారు. గతంలో జరిగిన 56 రోజుల పాటు జరిగిన సమ్మెలో సిపిఐ మొదటి రోజు నుండి చివరి వరకు కీలక పాత్ర పోషించిందనీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఏడు రోజులపాటు ఆమరణ హారదీక్ష చేసి సమస్యకు పరిష్కారం చూపారన్నారు. ఈ సమ్మెలో కూడా సిపిఐ మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని కార్మికులకు ఆయన భరోసా ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదే లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, పిడిఎస్ యు జిల్లా నాయకులు మస్తాన్ ,జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ , కన్వీనర్స్ బిఎస్ రెడ్డి , ఎన్ . నాగయ్య, ఎల్ ఆర్ కే రావు, ఎం ఆర్ నాథ్, పిట్టల సుధాకర్, జేఏసీ నాయకులు బేతంపూడి బుచ్చిబాబు, అనిత, రామలక్ష్మి, సుజాత, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు, మాధవరావు , రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**అక్రమ అరెస్టులను మానుకోవాలి. అరెస్టు చేసిన నాయకత్వాన్ని బేషరతుగా విడుదల చేయాలి:ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 24(నేటి శుభోదయ):తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు గత కొంతకాలంగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె బాట పట్టారు.సమ్మె చేస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం కనికరం లేకుండా అరెస్టులు లాఠీచార్జిలతో భయభ్రాంతులను చేయడం దుర్మార్గమని అరెస్టు చేసిన ఆర్టీసీ ఉద్యోగులను తక్షణమే విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు.హయత్ నగర్ డిపో పరిధిలో పనిచేసే ఏఐటియుసి అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు వెంకన్నను అక్రమంగా అరెస్టు చేయడం బాధాకరమని తక్షణమే విడుదల చేయాలని పర్వతాల డిమాండ్ చేశారు.ఆర్టీసీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఏఐటియుసి సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఆర్టీసీ కార్మికులు ఎలాంటి ఆత్మహత్య ప్రయత్నాలు చేయకుండా ప్రభుత్వంపై తిరగబడి పోరాడాలని కార్మికులకు ఈ రాష్ట్రంలోని ప్రజాసంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ప్రజలు మద్దతు తెలుపుతారని ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా నిలబడి పోరాడాలని ఆత్మహత్యలకు పాల్పడకూడదని ఆయన తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు

**ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించి ఆర్థిక స్వావలంబన సాధించాలి. జిల్లా కలెక్టర్ అంకిత్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24,( నేటి శుభోదయ),ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్ లో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థుల అభిప్రాయాలను తెలుసుకుని, శిక్షణను మరింత ఫలప్రదంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 2010లో స్థాపించబడిన "నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్" ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్ తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు.శిక్షణ పొందిన అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో, అలాగే విదేశాల్లో కూడా ఉపాధి పొందడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు . కొంతమంది స్వయం ఉపాధి ద్వారా తమ జీవనోపాధిని స్థిరపరచుకోవడం ప్రోత్సాహకరమని అన్నారు.అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వృత్తి విద్య కు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.ప్రస్తుతం పరిశ్రమలు, సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫిట్టింగ్, సోలార్ టెక్నాలజీ, మెషిన్ ఆపరేషన్, డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ కోర్సులు తక్కువ కాలంలో నేర్చుకునే వీలుతో పాటు త్వరగా ఉపాధి పొందే అవకాశం కల్పిస్తాయని తెలిపారు.వృత్తి విద్య కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా స్వయం ఉపాధికి కూడా బలమైన మార్గం చూపుతుందని అన్నారు. శిక్షణ పొందిన యువత చిన్న స్థాయిలో యూనిట్లు ప్రారంభించి క్రమంగా వ్యాపారాలను విస్తరించుకోవచ్చని, దీనివల్ల ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని .ప్రపంచ స్థాయిలో జపాన్, రష్యా వంటి దేశాలు వృత్తి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తున్నాయని, అదే విధంగా మన దేశంలో కూడా నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆర్థిక పురోగతిని సాధించవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చేతివృత్తులకు గౌరవం పెంచుకుని చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలను క్రమంగా అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని, సంప్రదాయ కోర్సులతో పాటు సోలార్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ హెచ్ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ 3వ రోజు సమ్మెకు సంఘీభావం తెలిపిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.

రాజేంద్రనగర్,ఏప్రిల్ 24(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వము తమ మేనిఫెస్టో ద్వారా ఎన్నికల వాగ్దానాల ద్వారా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం వెంటనే ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని కోరుతూ సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావంగా రాజేంద్రనగర్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి నిన్న మరణించిన శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ సమ్మెకు సంఘీభావం..తెలిపే కార్యక్రమంలో భాగంగా నా తోటి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ..గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ మనుగడ కోసం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని జీవో ఇచ్చిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విలీనం చేస్తామని మిగిలిన కోరికలు అన్నిటినీ తీరుస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినా కూడా కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చడం లేదని నిరంకుశ పాలన చేస్తుందని దుయ్యబట్టారు.ఆర్టీసీ కార్మికుల ఆవేదన..నాడు కేసీఆర్ అక్కున చేర్చుకుంటే..నేడు ఆత్మబలిదానాలా?.తెలంగాణలో కార్మికుల ప్రాణాలు ఇలా చవకబారిపోయాయా?.ఇందుకోసమేనా పోరాడి తెలంగాణ సాధించుకుంది.ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసంసమ్మె చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఒకఅమాయక ప్రాణం బలైంది. నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్,ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.80శాతం కాలిన గాయాలతో ఎంజీఎంలో చికిత్స పొందుతూ,తరువాత హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా,చివరకు ప్రాణాలు కోల్పోయాడు.ఇది ఆత్మహత్య కాదు,ఇది ప్రభుత్వ హత్య,ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి మోసం చేసిన ప్రభుత్వం..40 రోజుల ముందే నోటీసు ఇచ్చినా స్పందించని నిర్లక్ష్యపు ప్రభుత్వం కార్మికుల కష్టాలను పట్టించుకోని క్రూర వైఖరి రేవంత్ రెడ్డిది.ఈ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కార్తీక్ రెడ్డి అన్నారు.ప్రజల కోసం పని చేసే ఆర్టీసీ కార్మికులను ఇంతలా నిర్లక్ష్యం చేయడం దారుణం.వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి ప్రాణాలతో ఆడుకుంటోంది.శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలి అని కార్తీక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీనత..అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా,ప్రస్తుత ప్రభుత్వం ఆ బిల్లును ఆమోదింపజేయడంలో గానీ,తమ మ్యానిఫెస్టోలో ఇచ్చిన విలీనం హామీని నెరవేర్చడంలో గానీ పూర్తిగా విఫలమైంది.నాడు కేసీఆర్ చూపిన ఆత్మీయత నేడు కరువైంది.అధికారుల వేధింపులో లేక హామీల అమలులో జాప్యమో తెలియదు కానీ,కార్మికులు పెట్రోల్ పోసుకునే స్థాయికి వెళ్లడం బాధాకరం అని కార్తీక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్,రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి,రమేష్ ముదిరాజ్,మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్,సులేమాన్ డివిజన్ అధ్యక్షులు జహీర్ ఖాన్,శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షులు ముక్రం ఖాన్,పి.జయప్రకాష్,ప్రేమ్ గౌడ్,మైసిరెడ్డి,అక్కేమ్ రఘు యాదవ్,సరికొండ దుర్గేష్, శీలం తిరుపతి రెడ్డి,మజ్జిగ నరేష్ యాదవ్,యాదయ్య,సింహాద్రి,ఎస్.అశోక్ కుమార్,శ్రీను ముకేశ్ విద్యార్థి విభాగ నాయకులు మధు,గౌతం, నవీన్, నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ యూనియన్ నాయకులు,ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# చరిత్రాత్మక వేతన ఒప్పందం సాధించేందుకు సీఐటీయూ "ఎర్రజెండా" గెలవాలి

ఉద్యోగ భద్రత, కార్మికుల సంక్షేమం సీఐటీయూతోనే సాధ్యం
ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ ప్లాంటులో ఎన్నికల్లో చుక్కగుర్తుపై ఓటేసి సీఐటీయూను గెలిపించండి
ఆగం కావద్దు ఆలోచనతో ఓటెయ్యండి... ఇవి మన జీవితాల కోసం జరిగే ఎన్నికలు
మాయమాటలు, దొంగ మాటలు చెప్పే అపరిచితులను విజ్ఞులైన కార్మికులు తరిమేయ్యాలి
కార్మికుల పట్ల నియంతల వ్యవహరిస్తున్న యాజమాన్యం మెడలు వంచేందుకు సీఐటీయూ గెలవాలి
యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో తలదూర్చే హక్కు యాజమాన్యానికి ఎక్కడిది?
మెరుగైన మన సౌకర్యాల కోసం అందుబాటులో ఉండే "ఎర్రజెండా" నాయకత్వం అవసరం
ఏ పరిశ్రమలో నైనా మీరు కార్మికులను ఉద్ధరించారా రాంబాబుకు సూటి ప్రశ్న
సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు
కార్మికుల ఆనందోత్సవాలు, కేరింతల మధ్య ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ పరిశ్రమ ఎన్నికల గేట్ మీటింగ్
రేపటి ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ ప్లాంటులో ఎగరనున్న ఎర్రజెండా "సీఐటీయూ"




సదాశివపేట ఏప్రిల్ 24 నేటి శుభోదయ ప్రతినిధి ప్రతినిధి: ఎంఆర్ఎఫ్ అంకనపల్లి పరిశ్రమలో యూనియన్ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో కార్మిక సంక్షేమం ఉద్యోగ భద్రత చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం కోసం సిఐటియు సంఘం చుక్క గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు కార్మికులకు పిలుపునిచ్చారు.రేపు ఎంఆర్ఎఫ్ అంకనపల్లి పరిశ్రమలో యూనియన్ గుర్తింపు వెరిఫికేషన్ ఎన్నికలు ఉన్నాయి ఈరోజు సిఐటి యూనియన్ యొక్క గేట్ మీటింగ్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక హక్కుల కోసం సంక్షేమం కోసం పోరాడుతున్న ఏకైక సంఘం సిఐటియు అని అన్నారు ఈ పరిశ్రమలో మూడు అగ్రిమెంట్లు పూర్తి చేసిన కార్మిక సంఘాలు కార్మికులను మోసం చేశాయి అని అన్నారు. ఇప్పుడు సిఐటి కు ప్రత్యర్థిగా పోటీ చేస్తున్న రాంబాబు యాదవ్ మాటలు చెప్పడం తప్ప ఆచరణలో ఆయన వలన ఏమి కాదు అని అన్నారు. గతంలో మీ నాయకత్వంలో ఈ పరిశ్రమలు అగ్రిమెంట్ చేసి కార్మికులకు ఏమి ఉద్ధరించావో తెలుసు అన్నారు. కార్మికులకు మెరుగైన సౌకర్యాలు సాధించడంలో సిఐటి సంఘమే అగ్రగామిగా ఉందన్న విషయం ఆయనకు తెలుసు అన్నారు అబద్ధపు మాటలతో అసత్య ప్రచారతో కార్మికులకు మోసం చేయడం రాంబాబు యాదవ్ అలవాటు అని ఆయన అన్నారు. ఈ పరిశ్రమలో కార్మికులకు చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం ఉద్యోగ భద్రత కేవలం సిఐటి సంఘం వలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సిఐటియు సంఘం సమిష్టి నాయకత్వంతో ముందుకు పోతుంది అన్నారు. యజమాన్యం ఎన్నికలు జరగకుండా అనేక ప్రయత్నాలు చేసిన యాజమాన్యం ఆటలు సాగనివ్వలేదు అని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించే హక్కు కార్మిక సంఘాలకు ఉంది అన్నారు. కార్మిక సంఘాల ఎన్నికల్లో యజమాన్యం తలదూచడం దుర్మార్గమని అన్నారు రేపు జరిగే గుర్తింపు ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష అభ్యర్థి బీర మల్లేశం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు ఉపాధ్యక్షులు మాణిక్యం కోశాధికారి కె రాజయ్య సహాయ కార్యదర్శి యాదగిరి సదాశివపేట సిఐటియు నాయకులు లీల మల్లేశం శ్రీనివాస్ నర్సింలు కృష్ణమూర్తి ఎంఆర్ఎఫ్ అంకినపల్లి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 24 నేటి శుభోదయ :జిల్లాలోని ప్రతి నివాస ప్రాంతంలో ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.ప్రస్తుత వేసవిలో ఎక్కడ కూడా దాహార్తి సమస్య తలెత్తకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు.బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం బోధన్ బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలోని మండలాల ఎంపీడీఓలు,ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు,ఎం.పీ.ఓ లు ఇతర అధికారులతో కలెక్టర్ మంచినీటి సరఫరా స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు.ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి,అందుబాటులో ఉన్న నీటి వనరులు,చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు.రానున్న రెండు మూడు నెలలు ఎంతో కీలకమైనందున,నీటి సరఫరా విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు.ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ,అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు.పనులు చేపట్టడానికి ముందు స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు.అదేవిధంగా మరమ్మతులు చేపట్టే విషయాన్ని ప్రజలకు సైతం ముందుగానే తెలియజేస్తే వారు తగిన విధంగా సన్నద్ధం అవుతారని సూచించారు.చేతి పంపులు,బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు.అన్ని గ్రామ పంచాయతీలు,మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు.క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును పక్కాగా పర్యవేక్షణ జరపాలని,తాను కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని,ఎక్కడైనా నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని ఆదేశించారు.మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు వీలుగా ఎడపల్లి మండలం జానకంపేట వద్ద ఏర్పాటు చేసిన తరహాలోనే అనంతగిరి,నెహ్రూనగర్ గ్రామాలకు సైతం సమృద్ధిగా తాగునీటి సరఫరా కోసం ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కాగా మంచినీటి సరఫరా వ్యవస్థకు ఎక్కడ కూడా అంతరాయం ఏర్పడకుండా చూడాలని,పైప్ లైన్లు,వాల్వ్ లకు నష్టం కలిగేలా వ్యవహరించే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలని సూచించారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేందర్,డీపీఓ శ్రీనివాస్ రావు,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్న,మిషన్ భగీరథ ఈ.ఈలు రాకేష్,స్వప్న,డీఎల్పీఓలు శ్రీనివాస్,నాగరాజు,ఆయా మండలాల ఎంపీడీఓలు,ఏ.ఈలు,ఎంపీఓలు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థల పరిశీలన జరిపిన కలెక్టర్

### శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 24 నేటి శుభోదయ :అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,వసతి గృహ సముదాయం కోసం బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ ప్రాంతంలో ఎంపిక చేసిన స్థలాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు.ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళ నిర్మాణానికి ఈ స్థలాన్ని ఖరారు చేసినందున,శంకుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.త్వరలోనే పనులు ప్రారంభించి,నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి,సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ,ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే మంజూరీ తెలుపబడిన బోధన్ నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,డీ.ఈ రాందాస్,తహసీల్దార్ విఠల్,సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## మహేశ్వరం మండల్ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన శ్రీరాములు అందెల



ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి - శ్రీరాములు అందెల

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 24:)రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గత రెండు రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెలో భాగంగా ఈరోజు మహేశ్వరం మండలం ఆర్టీసీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు మహేశ్వరం మండల కేంద్రం బస్ డిపోకు చేరుకొని ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నిలిచారు. అనంతరం శ్రీరాములు ఆర్టీసీ కార్మికులతో కలిసి ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని...ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే ప్రజా రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు...కావున ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకుని ఆర్టీసీ కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి అని....వారు కోరిన న్యాయమైన డిమాండ్లను వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు టి యాదిష్ , జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్ , జిల్లా నాయకులు మిద్దె సుదర్శన్ రెడ్డి , పార్లమెంట్ కో-కన్వీనర్ అనంతయ్య గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, రుద్ర నాగరాజ్, గిరిజన మూర్ఛ రాష్ట్ర నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, ఉపాధ్యక్షులు నేనావత్ రూప్ సింగ్, కాసాని ఆనంద్ గౌడ్, కంది శీను, మోర్చా అధ్యక్షులు పాండు, రఘువీర్, సర్పంచ్ కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ సురేష్, పాండు నాయక్, చిన్నం జంగయ్య, మహేందర్, సందుల గణేష్, లోకేష్ చంద్రకాంత్, వెంకట్, మాజీ కౌన్సిలర్లు కాంటెకర్ మధుమోహన్, రాజమోని రాజు ముదిరాజ్, జపాల సుధాకర్, బాకీ విలాస్, శ్రీను, రవి నాయక్, ముఖేష్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, నితిన్ రెడ్డి, జెడి పవన్, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించిన రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 24: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సందర్భంగా, షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ తరపున కృతజ్ఞతా పూర్వక సన్మానం జరిగింది. గందె సురేష్ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ గందె సురేష్ ఆధ్వర్యంలో మహాసభ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించాలని తాము చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి జీవో వెలువడేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు ఆర్యవైశ్య సమాజం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.ముఖ్య అతిథులు మరియు పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ముఖ్య నేతలతో పాటు షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవ పూర్వక వందనాలు సమర్పించారు. సన్మానం స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల అభివృద్ధికి, సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహించడం ఆర్యవైశ్యులందరికీ గర్వకారణమని అన్నారు.

## వెల్నెస్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ అసద్ ఖాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చింతకుంట అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం,పండ్ల పంపిణీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 24 నేటి శుభోదయ :వెల్నెస్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ అసాద్ ఖాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చింతకుంట గ్రామంలోని స్వచ్ఛంద సేవా సంస్థ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం,పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.మానవత్వానికి మారుపేరు అయినా అసద్ ఖాన్ సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో ఉంటూ సమాజ సేవలో మరింత ముందుకు దూసుకు వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ - ఆపరేషన్స్ వినోద్ కుమార్,రెంజల్ మాజీ ఎంపిటిసి రవి,చింతకుంట స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మోహన్,పోలీస్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం శుభాకాంక్షలు హాజీ బాబా

### మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 24:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా మాట్లాడుతూ జాతీయ పంచాయతీరాజ్ 16 వ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు పల్లె ప్రగతి దేశానికి ప్రగతి ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయతీలకి ఒక ప్రత్యేక స్థానం గ్రామపంచాయతీ సక్రమ నిర్వహణ దేశానికి ప్రగతి అభివృద్ధికి సూచిక భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1993 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన సందర్భంగా, స్థానిక స్వపరిపాలన మరియు ప్రజాస్వామ్య వికేంద్రీకరణను ఈ రోజు వేడుకగా జరుపుకుంటారు. గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీల ప్రగతిని మరియు గ్రామీణ అభివృద్ధే లక్ష్యంగా ఈ దినోత్సవం నిర్వహిస్తారు. ముఖ్య అంశాలు:చారిత్రక నేపథ్యం: 1992 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఆమోదం పొంది, 1993లో అమలులోకి వచ్చింది.మొదటి దినోత్సవం: అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2010 ఏప్రిల్ 24న మొదటి జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ప్రకటించారు.ఉద్దేశం: గ్రామ పంచాయతీలకు అధికారాలు, బాధ్యతలను బదిలీ చేయడం మరియు గ్రామాల్లో స్థానిక పాలనను పటిష్టం చేయడం.వేడుకలు: ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీలకు అవార్డులు అందజేయడం, గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది.గాంధీజీ స్వప్నం: మహాత్మా గాంధీ భావించిన 'గ్రామ స్వరాజ్యం' సాధనలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఈ దినోత్సవం గ్రామీణ ప్రాంతాల సంక్షేమానికి, స్థానిక స్వపరిపాలనకు, మరియు ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు చాలా ముఖ్యమైనది ఈ సందర్భంగా మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా అన్నారు

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

### సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి

### మల్లాపూర్ లో చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన సర్పంచ్ నరసింహారెడ్డ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 24 :బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ లో సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తి తీర్చడానికి ఇలాంటి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాణి, ఉపసర్పంచ్ స్వరూప,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గానికి 22 ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరు


### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

### కేంద్రాలు సత్వరమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24,( నేటి శుభోదయ),కొత్తగూడెం నియోజకవర్గానికి రికార్డు స్థాయిలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, ఇది నియోజకవర్గ రైతాంగానికి ఎంతో శుభపరిణామమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరుపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ..గత ప్రభుత్వాల హయాంలో మండలానికి కేవలం ఒకటి, రెండు కేంద్రాలు మాత్రమే ఉండేవని, కానీ తమ ప్రత్యేక కృషితో ఈసారి ఏకంగా 22 కేంద్రాలను మంజూరు చేయించడం జరిగిందని, సుజాతనగర్ మండలానికి 4 కేంద్రాలు, చుంచుపల్లి మండలానికి 4 కేంద్రాలు, లక్ష్మీదేవిపల్లి మండలానికి 5 కేంద్రాలు, పాల్వంచ మండలానికి 9 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, పంటను సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లే అవసరం లేకుండా గ్రామాల సమీపంలోనే కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తద్వారా రైతులకు రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, దళారుల ప్రమేయం లేకుండా మద్దతు ధర నేరుగా వారి ఖాతాల్లోనే జమ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో కేంద్రాలు రావడం వల్ల ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని, ఎక్కడా జాప్యం జరగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల మేలుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు, సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

## కామ్రేడ్ సంజయ్ సింఘ్వికి నివాళులు అర్పించిన టి యు సి ఐ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 24 నేటి శుభోదయ :ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కామ్రేడ్ సంజయ్ సింగ్వి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిమిషాలు మౌనం పాటించి,నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేందర్ ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ....టియుసిఐ ఆలిండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంజయ్ సింఘ్వి ఇంటర్నేషనల్ కోఆర్డినేషన్ ఆఫ్ రివల్యూషనరీ పార్టీస్ & ఆర్గనైజేషన్స్ ఆసియా కో-ఆర్డినేటర్ గా పనిచేశారన్నారు.ప్రారంభం నుండి ఆయన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆలిండియా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారన్నారు.కామ్రేడ్ సంజయ్ 40 సంవత్సరాలకు పైగా విప్లవ కమ్యూనిస్ట్ ఉద్యమంలో చాలా చురుకుగా ఉన్నారన్నారు.కామ్రేడ్ సంజయ్ మరణం పార్టీకి,మన దేశ విప్లవ కమ్యూనిస్ట్ ఉద్యమానికి అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర నష్టమన్నారు.కామ్రేడ్ సంజయ్ సింఘ్వికి జోహార్లు అర్పిస్తున్నామన్నారు.కామ్రేడ్ సంజయ్ సింఘ్వి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ట్రేడ్ యూనియన్ శ్రేణులు కృషి చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న,డి.రాజేశ్వర్,జిల్లా నాయకులు సాయరెడ్డి,కిరణ్,పీ.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు కే.గణేష్,పీవైల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా,టియుసిఐ నాయకులు శివకుమార్,శాంతికుమార్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం లో ఆర్టీసీ 3 వ రోజు సమ్మెకు సంఘీభావం తెలిపిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం డిపో వద్ద కార్తీక్ రెడ్డిమాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వము తమ మేనిఫెస్టో ద్వారా ఎన్నికల వాగ్దానాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన జీవో ప్రకారం వెంటనే ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ కార్మికులు న్యాయపరమైన హక్కుల డిమాండ్ల సాధనకై చేస్తున్న సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన పూర్తి మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ సర్కార్ దిగివచ్చి పరిష్కరించే వరకు మీ వెంటే ఉంటామన్న బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి . రాజేంద్రనగర్ మరియు మహేశ్వరం బస్ డిపోల వద్ద ఆర్టీసీ కార్మికులు 3వ రోజు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బిజెపి పార్టీ

### కమిటీలతో కాలయాపన చేయకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బిజెపి భువనగిరి ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 24: ఆర్టీసీ కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బిజెపి సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంగా షాద్ నగర్ బస్ స్థాండ్ లోని ఆర్టీసీ కార్మికులను కలిసి వారికి మద్దతుగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు సంఘీభావం తెలపడం జరిగింది.వారు ఇరువురు మాట్లాడుతూ కమిటీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు.ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చి ఆర్టీసీ కార్మికులను ఆదుకోవాలని అన్నారు.ఆర్టీసీ కార్మికులు అధైర్య పడకుండా ఎవరుకూడ తొందరపాటు నిర్ణయాలు తీసుకుని ఆత్మ అత్యలు చేసుకోకూడదు ఉద్యమాల ద్వారా సమస్యను పరిష్కరించుకుందాం అని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.ఆర్టీసీ కార్మికులకు ఎల్లప్పుడు బిజెపి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరి వెంకటేష్ గుప్త, కౌన్సిలర్ ప్యాట అశోక్, అప్పోజు విజయ్ బాస్కర్, శ్రీనివాస్ చారి, మల్ చలం మురళీ, మఠం ఋషికేష్, ఇస్నాతి గంగాధర్, అనిల్ కుమార్ గౌడ్, సుదీర్ పటేల్, గణేష్ నాయక్, శ్రావణ్, క్యాత్రమోని రమేష్, చెవుల బాస్కర్ మరియు ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలి

### : కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్‌మల్కాజిగిరి, ఏప్రిల్ 24: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన, సమగ్ర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిజాంపేట్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రి పనితీరు, మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రోజువారీ ఓపీ సంఖ్య, అందుబాటులో ఉన్న సదుపాయాలపై మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పార్టిషన్, ల్యాబ్, స్టోర్ ఏర్పాటు అవసరమని వైద్యాధికారి తెలియజేయగా, అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. ప్రాంతంలో జనాభా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆశా వర్కర్లను పెంచాల్సిన అవసరాన్ని స్థానికులు ప్రస్తావించగా, దానిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గర్భిణీల ఎఎన్సీ చెకప్‌లు, రక్తహీనత (ఎనీమియా) కేసులపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఫార్మసిస్ట్‌కు ఔషధ నిల్వలను సమర్థంగా నిర్వహించడంతో పాటు అత్యవసర విభాగాన్ని సక్రమంగా ఉంచాలని సూచించారు. రోగులకు మందులు అందించే సమయంలో గడువు తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు.అనంతరం ఆసుపత్రి రిజిస్టర్లను పరిశీలించి, వ్యాక్సినేషన్, ఇమ్మ్యునైజేషన్ కార్యక్రమాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులు చిన్నారుల కోసం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి చేయగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవసరమైన వివరాలను సేకరించి ప్రతిపాదనలు పంపాలని నిజాంపేట్ ఎంఆర్‌ఓకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో తహసీల్దార్ వాణి, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌ఓ లావణ్యరెడ్డి, మెడికల్ ఆఫీసర్ మాధురి, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## రేవంత్ ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు గట్టి 'చెంపపెట్టు:రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షుడు పోరెడ్డి.ధర్మా రెడ్డి



రాజేంద్రనగర్,ఏప్రిల్ 24(నేటి శుభోదయ):పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కాదు..అది కాంగ్రెస్ రాసిన పీసీసీ స్క్రిప్ట్!హైదరాబాద్ కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కోసం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి కోలుకోలేని దెబ్బ అని రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మ రెడ్డి పేర్కొన్నారు.

విచారణ పేరుతో గత మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ కక్షసాధింపులు నేటి తీర్పుతో బట్టబయలయ్యాయని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన హైకోర్టు తీర్పులోని ప్రధానాంశాలను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.చట్టాన్ని తుంగలో తొక్కిన సర్కార్ సహజ న్యాయ సూత్రాలు,ప్రాథమిక హక్కులు,ఎంక్వయిరీ యాక్ట్-1952 నిబంధనలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని పోరెడ్డి ధర్మా రెడ్డి ధ్వజమెత్తారు.

సెక్షన్ 8బి ప్రకారం ఎవరి ప్రతిష్టకైనా భంగం కలిగే అవకాశం ఉంటే,వారికి ముందే నోటీసు ఇచ్చి వివరణ కోరాలి.కానీ కేసీఆర్,హరీష్ రావు,అధికారుల వివరణ తీసుకోకుండానే వారిపై ప్రతికూల వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధమని కోర్టు తేల్చిచెప్పిందని ఆయన గుర్తుచేశారు.అది పీసీ ఘోష్ కమిషన్ కాదు..పీసీసీ స్క్రిప్ట్!"ఇది స్వతంత్ర కమిషన్ ఇచ్చిన నివేదిక కాదు,గాంధీ భవన్ నుంచి కాంగ్రెస్ పార్టీ రాసిచ్చిన పిసిసి స్క్రిప్ట్ అని బీఆర్ఎస్ మొదటి నుంచి చెబుతోంది.ఈ రోజు అదే నిజమని తేలింది.అని పోరెడ్డి ధర్మ రెడ్డి ఎద్దేవా చేశారు.పిటిషనర్లకు నష్టం కలిగించేలా ఉన్న కమిషన్ లోని అంశాలన్నీ చట్టపరంగా 'ఇన్-ఆపరేటివ్' అని కోర్టు ప్రకటించడం ద్వారా ఆ నివేదికకు చట్టబద్ధత లేదని స్పష్టమైందన్నారు.రాజకీయ కుట్రలు అట్టర్ ఫ్లాప్ కేసీఆర్ ప్రతిష్టను మసకబార్చాలని చేసిన కుట్రలు బెడిసికొట్టాయని,నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు స్టే ఇవ్వడం కాంగ్రెస్ అబద్దాల ప్రచారానికి పరాకాష్ట అని ఆయన అన్నారు.రైతులపై కక్ష..ప్రాజెక్టుపై నిర్లక్ష్యంరెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే సరిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ ప్రతీకారంతో మూలపడేశారని ఆయన మండిపడ్డారు.మూడేళ్లుగా తెలంగాణ రైతాంగాన్ని నిలువునా ముంచుతూ,గోదావరి జలాలను పక్క రాష్ట్రానికి దోచిపెట్టే కుతంత్రం రేవంత్ రెడ్డిది" అని ఆరోపించారు.పోరెడీ ధర్మరెడ్డి ప్రధాన డిమాండ్లు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమాత్రం ఆలస్యం చేయకుండా మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు పూర్తి చేసి సాగునీరు అందించాలి.కేవలం ప్రచార ఆర్భాటాలే కాకుండా,ప్రాజెక్టులపై చిత్తశుద్ధితో పని చేయాలి,లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.న్యాయస్థానం కేసీఆర్ వాదనతో ఏకీభవించడం ద్వారా,ఇది కేవలం రాజకీయ వేధింపుల కోసం జరిగిన ప్రయత్నమే తప్ప వాస్తవాలను వెలికితీసే ప్రయత్నం కాదని నిర్ధారణ అయ్యిందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, గిరిబాబు, నవీన్ కుమార్, సరికొండ దుర్గేష్, గౌతమ్, విజయ్, యాదయ్యా, లక్కీ నీరజ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు ఏప్రిల్ 27న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సత్తుపల్లి మునిసిపాలిటీ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




నేరెడ్ మెట్ , ఏప్రిల్ 24: సమాజంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఆర్థిక స్వావలంబన సాధించాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సైనిక్‌పురిలో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని విద్య, వైద్య రంగాల్లో ముందంజ వేయాలని సూచించారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజంలోని ఇతరులను కూడా ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలు, సబ్సిడీలు, రుణ సౌకర్యాలు, మార్కెట్ అవకాశాలపై అవగాహన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వ్యాపారం కేవలం ఆదాయ వనరు మాత్రమే కాకుండా, స్వాభిమానాన్ని పెంపొందించే శక్తిగా, ఆత్మనిర్భరతకు బాటలు వేసే సాధనంగా నిలుస్తుందని చెప్పారు. ప్రత్యేకంగా యువతను ఉద్దేశించి, ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, బ్యాంకులు, సంబంధిత వేదికలు యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఎస్సీలకు అందాల్సిన ప్రతి సంక్షేమ పథకం అర్హులకు చేరేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐసీసీ తెలంగాణ ఎస్సీ ఎస్టీ అధ్యక్షుడు నల్ల బాబు, జోనల్ మేనేజర్ సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్‌హెచ్ఓ సురేష్, జిల్లా ఎల్‌డీఎం మేనేజర్ శివప్రసాద్, ఏ.డి. జయంతి, లంబోధర్ మిశ్రా, వెంకటేశ్వరరావు, అబ్దుల్ ఖాదర్, ప్రతినిధులు సహదేవ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్, అంజయ్య, పార్టీ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, మురుగేష్, శివగౌడ్, చిన్నం శ్రీనివాస్, హేమంత్ పటేల్, సుమన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సాధారణ నిర్ణయం మాత్రమే కాదు

### ఇది నిజానికి సాధించిన నిజాయితీకి విజయం.రాజకీయ ప్రతీకారానికి ఎదురుదెబ్బ.




రాజేంద్రనగర్,ఏప్రిల్24(నేటి శుభోదయ):ప్రభుత్వానికి స్పష్టమైన సందేశం హైకోర్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక స్పష్టమైన,కఠినమైన సందేశం ఇచ్చిందన్నారని సులేమాన్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జహీరుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..దర్యాప్తు పేరుతో జరుగుతున్న రాజకీయ ప్రతీకారం చట్టవిరుద్ధమని తేల్చింది.నేచురల్ జస్టిస్,ఫండమెంటల్ రైట్స్,చట్టంలోని ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘిస్తూ చేసిన చర్యలను దేశం మొత్తం గమనిస్తోంది.ఇది కమిషన్ కాదు,కాంగ్రెస్ స్క్రిప్ట్ మేము మొదటి నుంచే చెబుతున్నాం.ఇది స్వతంత్ర కమిషన్ కాదు,ఇది కాంగ్రెస్ పార్టీ రాసిన స్క్రిప్ట్.ఇప్పుడది కోర్టు తీర్పుతో స్పష్టమైంది.ఎవరైనా వ్యక్తికి సమాధానం చెప్పే అవకాశం ఇవ్వకుండా,వారి వాదనలు వినకుండా,వారి ప్రతిష్టను దెబ్బతీయడం చట్టవిరుద్ధం.సెక్షన్ 8బిని ఉల్లంఘించినందున,కోర్టు ఆ రిపోర్ట్‌లోని హానికర అంశాలను రద్దు చేసింది.మూడు సంవత్సరాల అబద్ధాలు బయటపడ్డాయి గత మూడు సంవత్సరాలుగా జరిగిన ప్రచారం,మీడియా ట్రయల్,రాజకీయ డ్రామా ఇవన్నీ ఇప్పుడు బహిర్గతమయ్యాయి.కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలన్న ప్రయత్నం పూర్తిగా విఫలమైంది.కోర్టు స్పష్టం చేసింది.ఈ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోలేమని.అంటే మొత్తం కథనం అబద్ధాలపై నిర్మించబడిందని అర్థం.రైతులకు నష్టం ఈ రాజకీయ ప్రతీకారం వల్ల నష్టపోయింది ఎవరు తెలంగాణ రైతులు.కేవలం రెండు పిలర్స్ రిపేర్ చేస్తే సరిపోయే ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారు.మూడు సంవత్సరాల పాటు సాగునీటిని ఆపి,రైతులను ఇబ్బందులకు గురిచేశారు.ఇది నిర్లక్ష్యం మాత్రమే కాదు,బాధ్యతారాహిత్యం.ఇప్పుడు క్షమాపణ మరియు చర్య అవసరం మా డిమాండ్ స్పష్టంగా ఉంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలి.అలాగే వెంటనే మెడిగడ్డ బ్యారేజ్ రిపేర్ పూర్తి చేసి రైతులకు నీరు అందించాలి.ఇప్పుడు డ్రామా కాదు,పని చేయాల్సిన సమయం వచ్చింది.ముగింపు ఈ తీర్పు ఒక విషయం స్పష్టం చేస్తోంది.నిజాన్ని ఎంతకాలం దాచినా..చివరికి నిజమే గెలుస్తుంది.అబద్ధాలు,రాజకీయ ప్రతీకారంతో రాజకీయాలు చేసే వారికికోర్టు,ప్రజలు సమాధానం ఇస్తారు.ఈ కార్యక్రమంలో సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్,సయ్యద్ అమీర్,రహ్మాన్,ఇబ్రహీం,అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లో గర్భిణీ మహిళ సుఖ ప్రసవం



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన అనిత (22) అనే గర్భిణీ మహిళకు శుక్రవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. ఈ సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది లక్ష్మీ పల్లి గ్రామానికి చేరుకొని అనితను ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యలో పురిటి నొప్పులు రావడం జరిగింది. పురిటి నొప్పులు అధికమవడంతో 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ నరేందర్ అంబులెన్స్ను మార్గమధ్యలో ఆపి నార్మల్ డెలివరీ చేశాడు. అనితకు పండంటి మగ బిడ్డ జన్మించాడు తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండడంతో వారిని వనపర్తి మాత శిశు సంక్షేమ ఆస్పత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న అంబులెన్స్ సిబ్బందిని మెడికల్ టెక్నీషియన్ నరేందర్ పైలెట్ రాఘవేంద్రను అనిత కుటుంబ సభ్యులు ఎంతో అభినందించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ గారు మరియు వనపర్తి జిల్లా మేనేజర్ రత్నమయ్య గారు అంబులెన్స్ సిబ్బందిని అభినందించడం జరిగింది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ముత్తారం:నేటి శుభోదయ-24: మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్నేని బుచ్చాంరావు మామ మొగుళ్ళపల్లి గ్రామానికి చెందిన పడిదెల బుచ్చారావు ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా శుక్రవారం ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు గాదం శ్రీనివాస్,ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి కొండాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళిత సేవలకు గౌరవం దళిత రత్న అవార్డుల ప్రదానం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరెడ్ మెట్ , ఏప్రిల్ 24: సమాజంలో దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తులను ప్రోత్సహించడం అవసరమని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దళిత రత్న అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం సేవలు అందిస్తున్న వారిని గుర్తించి సత్కరించడం సమాజానికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. వివిధ రంగాలలో దళిత నాయకులు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు ప్రదానం చేయడం శుభ పరిణామమని అన్నారు. దళితుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, వైద్య రంగాల సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సమాన అవకాశాల ద్వారా సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. దళిత రత్న అవార్డుల ప్రదానానికి కృషి చేసిన రావుల అంజయ్య, శరణగిరి తదితరులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. దళిత రత్న అవార్డు గ్రహీతలు: శివశంకర్, మహేష్, సర్వేష్, భాస్కర్, స్వామి, వీరేష్, మునియా నాయక్, పెంటయ్య, రవీందర్, నరేష్, రంజిత్, సంజీవ, గణేష్ నాయక్, గణేష్, నర్సింగ్ తదితరులు. ఈ కార్యక్రమంలో రావుల అంజయ్య, శరణగిరి, ఇతర నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్-24, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో నిర్మిస్తున్న నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ముత్తారం మండలంలో నిర్మాణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనులను వేగవంతం చేసి రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2, నాటికి కార్యాలయాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చర్యలు తీసుకుని పనులు గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే మండలంలో చేపట్టిన 28 పాఠశాల అభివృద్ధి పనులను వేసవి సెలవుల్లో పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలల్లో పెయింటింగ్ సహా అన్ని పనులు సమయానికి పూర్తి చేయాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ మధుసూదన్, ఏఈ పీఆర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతకు పెబ్బేరు మండల

### మహిళ అధ్యక్షురాలు బండారి సుజాత ఘనంగా సన్మానశీ



వనపర్తి జిల్లా బెక్కం గ్రామం చిన్నంబావి మండల్ నేటి శుభోదయ: విద్యార్థి దశ నుండి గత రెండు దశాబ్ద కాలం నుండి దళిత ఉద్యమంలో ఉంటూ ఉద్యమం కోసం ఎన్నో అణచివేతలకు గురి అవుతూ సమాజంలో ఉన్న అసమానతలతో పోరాడుతూ ఉద్యమాన్ని ముందుకు నడుపుతూన్న వీ-రూ చిన్నంబావి మండల అధ్యక్షుడు దేవని రమేష్ గారికి దళితరత్న అవార్డు రావడం జరిగింది.. ఈ సందర్భంగా బండారు సుజాత వారి కుటుంబ సమేతంగా దేవని రమేష్ గారికి శాలువా కప్పి ,పూలదండ వేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా బండారి సుజాత మాట్లాడుతూ మీరు ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, యువతకు మీరు ఒక ఆదర్శంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు

## వేసవి తాపం నుంచి ఉపశమనం వినాయక్ నగర్‌లో చలివేంద్రం ప్రారంభం

### : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




నేరెడ్ మెట్,ఏప్రిల్ 24: పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం అవసరమని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక్ నగర్ రైల్వే ట్రాక్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాదాచారులు, కార్మికులు, ప్రయాణికులు దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించడం తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన తులసి సురేష్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, సురేష్, శేఖర్ గౌడ్, కృష్ణమూర్తి, చందు, పేపర్ శీను, బాలకృష్ణ, హేమంత్ రెడ్డి, హేమంత్ పటేల్, రాజు, సాయి సాగర్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## అంపల్లి గ్రామంలో మద్యపాన నిషేధానికి గ్రామసభ సంకల్పం




వికారాబాద్ 24ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా అంపల్లి గ్రామంలో మద్యపాన నిషేధానికి గ్రామస్తులు ఏకమయ్యారు. గ్రామంలో మద్యం విక్రయాలు కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతూ, అనేక కుటుంబాలు తాగుడుకు బానిసై చిన్నాభిన్నం అవుతున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనంతయ్య మాట్లాడుతూ గ్రామంలో మద్యపానం పూర్తిగా అరికట్టేందుకు ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి నిషేధానికి నడుం బిగించారని తెలిపారు. గ్రామసభలో తీసుకున్న నిర్ణయం ప్రకారం గ్రామంలో మద్యం విక్రయాలు జరిపితే పంచాయతీ తరఫున రూ.25,000 జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. నిషేధం అమలు భాగంగా గ్రామంలో ఉన్న మద్యం దుకాణాలకు వెళ్లి పంచాయతీ ప్రతినిధులు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హాకా రైతు సేవ కేంద్రం ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట పై అవగాహన

### -సి పి 509 సీడ్ తో మొక్కజొన్న పంట అధిక దిగుబడి

### -రైతు ఆయిల్ అంజయ్య గౌడ్ కు సన్మానం




నేటిశుభోదయ: తలకొండపల్లి( ఏప్రిల్ 24): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని హాక రైతు సేవ కేంద్రం ఆధ్వర్యంలో రైతులు విత్తన మొక్కజొన్న పంట సి పి 509 అనే వెరైటీ గల మొక్కజొన్న పంట తో దిగుబడి బాగా వస్తుందని సి పి కంపెనీ సిబ్బంది రైతుల సమక్షంలో పంటపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామంలోని ఆయిల్ అంజయ్య గౌడ్ వేసిన మొక్కజొన్న పంటలో దిగుబడిని పరిశీలించారు. ఈ సందర్భంగా అంజయ్య గౌడ్ మాట్లాడుతూ...రైతులు మొక్కజొన్న పంటను ప్రత్యామ్నాయంగా ఎంచుకొని కంపెనీల సహాయంతో నష్టాలను తగ్గించుకుంటూ స్థిరమైన ఆదాయాన్ని ఆశిస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర 2400 తో కొనుగోలు చెయ్యడం హర్షనీయం. రైతులు సాంప్రదాయ పంటలు సాగు చేస్తూ వరుస నష్టాలను ఎదుర్కొంటున్న జిల్లా రైతులు ఇప్పుడు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా విత్తన మొక్కజొన్న పంట సాగు రైతులకు కొత్త ఆశగా మారింది. పెట్టుబడి భారం తక్కువగా ఉండటంతో పాటు కంపెనీలే విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు అందజేయడం రైతులకు ఊరటనిస్తోంది. ముందస్తుగా నగదు సహాయం కూడా అందించడం వల్ల అప్పుల భారం లేకుండా రైతులు సాగు చేయగలుగుతున్నారు. ప్రస్తుతం పంట ఎదుగుదల కూడా ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నరసింహారెడ్డి, రాజేందర్ రెడ్డి, సాయికుమార్, మాణిక్యరెడ్డి, మల్లేష్ యాదవ్. నిరంజన్, ఎల్లయ్య.శేఖర్, కృష్ణయ్య, శ్రీశైలం, ప్రసాదు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు సమస్యలు! క్షణాల్లో పరిష్కరిస్తున్న సర్పంచ్

### -ఎక్కడ సమస్య వస్తే అక్కడ నేనున్నానంటున్నా రాంపూర్ గ్రామ సర్పంచ్





నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో ఆకాల వనగండ్ల వర్షానికి రాంపూర్ నుండి చంద్రదన వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెట్లు విరిగి రోడ్డుమీద పడి రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్ తీగల మీద భారీ వృక్షాలు పడిపోవడంతో రాంపూర్ గ్రామానికి కరెంటు అంతరాయం కలగడం జరిగింది. ప్రయాణికుల ద్వారా విషయం తెలుసుకొని వెంటనే రాంపూర్ గ్రామ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్ చెట్లు విరిగిన ప్రదేశానికి వచ్చి జెసిబి సహాయంతో రోడ్ మీద పడ్డ చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది జరగకుండా చేయడం జరిగింది. విద్యుత్ అధికారులతో మాట్లాడి లైన్మెన్ ని పిలిపించి కరెంటు మరమ్మతులు చేయడంతో ప్రయాణికులకు మార్గం సులభమైంది. అటుగా వెళ్లే ప్రయాణికులు సర్పంచి చేసే పనిని చూసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెంటు లైన్ మెన్ శ్రీను,కొమురయ్య యాదవ్, చిల్కం శేఖర్ ముదిరాజ్ రొయ్యల రమేష్ ముదిరాజ్, వనం నరసింహ యాదవ్,పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌గా బి. సుమతి



నేరెడ్ మెట్,మల్కాజ్‌గిరి కమిషనరేట్ , ఏప్రిల్ 24: మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి బి. సుమతిను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జరిచేసారు. పోలీసు విభాగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సుమతి, వివిధ కీలక బాధ్యతల్లో పనిచేసి విశేష సేవలు అందించారు. ముఖ్యంగా ఇంటెలిజెన్స్, భద్రతా విభాగాల్లో ఆమెకు ఉన్న అనుభవం మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లో చట్టం, శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పాటు అందించనుంది. ప్రజా సమస్యలపై స్పందన, నేరాల నియంత్రణ, మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తారని ఉన్నతాధికారులు బావిస్తున్నారు .

## భరోసా కేంద్రం బాధ్యత మహిళలకు అండగా నిలుస్తుంది




రాజేంద్రనగర్,ఏప్రిల్ 24(నేటి శుభోదయ):భరోసా కేంద్రం బాధ్యత మహిళలకు అండగా నిలుస్తుందని రూరల్ సీఐ నరసింహ నాయక్ అన్నారు. శుక్రవారం శంషాబాద్ మండల పరిధిలోన తొండుపల్లి, హమిద్దుల నగర్ లో గో ఇండియా ట్రస్ట్ తో కలసి ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శంషాబాద్ రూరల్ సీఐ నరసింహ నాయక్,గో ఇండియా ట్రస్ట్ కు చెందిన వెంకటేష్ ఆధ్వర్యంలో శంషాబాద్ భరోసా వారి న్యాయ సలహాదారు దీనిని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..భరోసా కేంద్రం మహిళలు చిన్నారులపై లైంగిక వేధింపులు లేదా,చిత్రహింసలకు గురైన సందర్భాలలో న్యాయ సాయం వైద్యం అందించే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. కుటుంబంతో ఇంట్లో అన్యాయమైన సమయం గడపడం వల్ల ఆన్లైన్,ఆఫ్లైన్,ట్రంప్లా ప్రమాదాన్ని తగ్గించవచ్చని అలాగే గృహహింస సైబర్ నేరాలను తగ్గించే ప్రాముఖ్యత గురించి వివరించారు. 1098,100,112, వంటి హెల్ప్ లైన్ ల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ లక్ష్మి,సునీత,రాధిక,కమిటీ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పోమాల్ పల్లికొండారెడ్డి పల్లి ముదిరాజ్ సంఘం నూతన చైర్మన్, డైరెక్టర్‌లకు ఘన సన్మానం




కేశంపేట, నేటి శుభోదయ :పోమాల్ పల్లికొండారెడ్డి పల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో ముదిరాజ్ సంగం నూతన చైర్మన్‌గా ఏర్పుల లింగం ముదిరాజ్, డైరెక్టర్‌గా ఏర్పుల రమేష్ ముదిరాజ్ నియమితులవడంతో గ్రామ పెద్దలు సర్పంచ్ పల్లె ఆనంద్, ఉప సర్పంచ్ కే. నరేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి ఘన సన్మానం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘం ఐక్యతతో ముందుకు సాగాలని, గ్రామాభివృద్ధిలో సంఘం కీలక పాత్ర పోషించాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లింగం ముదిరాజ్, రమేష్‌లు సంఘం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని, యువతకు మార్గదర్శకత్వం ఇవ్వాలని కూడా సూచించారు. సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ స్వరూప్, వార్డ్ సభ్యులు పీ. వెంకట్రాం రెడ్డి, అరవింద్,సంగీత, పీ. మాధవ్ శిరీష, కుమ్మరి శేఖర్,డీలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**: మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**కొండపాక మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం**



కొండపాక, 24 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : కొండపాక మండలంలోని వివిధ గ్రామాల్లో పీఏసీఎస్ (గ్రూజా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను విరూపాక్ష శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని బంధారం, అంకిరెడ్డిపల్లి, జప్తి నాచారం, మర్పడగ, సిరిసనగండ్ల, ధమక్కపల్లి, కొండపాక, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో ఈ కేంద్రాలను ఆయన రిబ్బన్ కట్ చేసి అందుబాటులోకి తెచ్చారు. విరూపాక శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించి, త్వరితగతిన కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు పీఏసీఎస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి

**అర్బన్ ఎమ్మెల్యేతో మాజీ సైనికుల సంక్షేమ సంఘం భేటీ..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 24 నేటి శుభోదయ :మాజీ సైనికులు,వారి కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు.నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మాజీ సైనికులకు అందాల్సిన సంక్షేమ పథకాల్లో జాప్యం జరుగుతుందన్నారు.ప్రధానంగా ఆస్తి పన్ను,ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్,ఇళ్ల స్థలం,వ్యవసాయ భూములు తదితర పథకాలు తొందరగా అమలు కావడంలేదని తన దృష్టికి తీసుకొచ్చారు అన్నారు.సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఆస్తిపన్ను విషయంలో మున్సిపల్ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.తమతో సమావేశం నిర్వహించిన మొదటి ఎమ్మెల్యే...మాజీ సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మొదటి ఎమ్మెల్యే... ధన్ పాల్ సూర్యనారాయణ అని సంఘం జిల్లా అధ్యక్షుడు సూర హర ప్రసాద్ తెలిపారు.తమ సమస్యలను ప్రత్యేకంగా విన్నారన్నారు.అనంతరం వినతి పత్రం అందజేశారు.సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు మధుసూదన్,సహాయ కార్యదర్శి రూపేష్ కుమార్,సలహాదారులు మోహన్,కోశాధికారి థామస్ తదితరులు పాల్గొన్నారు.


# అనుమతుల నిరాకరణలో దుకాణాల సముదాయ నిర్మాణం

**– ఖమ్మం టౌన్ ప్లానింగ్ కన్నసన్నలలో జరుగుతున్న కట్టడాలు**


**– మాజీ కౌన్సిలర్ నిర్వాకం అంతా ఇంతా కాదే...**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ఏ మూలన చూసిన ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమాలు, అక్రమ నిర్మాణాలు జరుగుతున్న సంబంధించిన ఖమ్మం టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్ర మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలో గల శ్రీనివాస్ నగర్ పరిధిలో గల అయ్యప్ప స్వామి దేవాలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో అనుమతి లేకుండా దుకాణాల సముదాయ నిర్మాణం జరుగుతున్న అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. ఇదంతా చూస్తే ఖమ్మం టౌన్ ప్లానింగ్ అధికారుల కన్నసన్నలలో జరుగుతున్న కట్టడాలు అని చెప్పక తప్పదు. ఖమ్మం టౌన్ ప్లానింగ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే ఆ మైదానంలో పెద్ద ఎత్తున నిర్మాణం జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని విషయం అని చెప్పక తప్పదు. అక్కడి పరిస్థితిని చూస్తే పలు అనుమానాలకు తావు ఇస్తోంది. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల కన్నసన్నలలోనే నిర్మాణం జరుగుతుంది అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఓ మాజీ కౌన్సిలర్ ప్రమేయంతో నిర్మాణం యదేచ్ఛగా కొనసాగుతున్న అక్కడ పరిస్థితి చూస్తే అధికారుల ప్రమేయం లేకుండానే ఇలా నిర్మాణం జరుగుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఈ భూమి కి సంబంధించిన విషయంలో అయిదుగురు మధ్య భాగాల కోసం దశాబ్దాల పైగా ఘర్షణ వాతావరణం నెలకొంది. మరోవైపు ఇరువురు న్యాయ స్థానంలో కేసులు నమోదయ్యాయి. ఇలా న్యాయ స్థానంలో ఉన్న స్థలానికి ఖమ్మం నగర పాలక సంస్థ కు చెందిన టౌన్ ప్లానింగ్ విభాగం అనుమతులను నిరాకరించారు. అయితే అదే విభాగానికి చెందిన పలువురు అధికారులు ఈ దుకాణాల సముదాయ నిర్మాణానికి లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇదే స్థలం లో గతంలో పారిశ్రామిక విభాగంగా పరిగణనలోకి తీసుకుని అనుమతుల నిరాకరణ చేశారనే విషయం తెలిసిందే. గతంలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస పార్ బాయిల్డ్ రైస్ మిల్లుగా ఉండేది. ఇది సుమారు 11,347 గజాల స్థలంగా నిర్ణయించారు. ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని న్యాయస్థానం సైతం తీర్పును వెలువరించింది. దానిని సైతం కాదు అని ఓ మాజీ కౌన్సిలర్ ప్రమేయంతో అక్రమంగా నిర్మాణం చేస్తున్నారు. మరోవైపు ఈ భూమికి సంబంధించిన విషయం పై పలుమార్లు ఆ స్థల యాజమాన్యాన్ని కాదు అని సొంత నిర్ణయాలతో అక్రమ పద్ధతుల్లో నిర్మాణం చేయడం వెనుక రాజకీయ కోణం దాగివుంది అనే అనుమానాలకు తావు ఇస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే అక్రమ నిర్మాణాలను అడ్డుకొని తక్షణమే కూల్చి వేసి ఇలాంటి అక్రమ పద్ధతులకు కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.



# మంత్రి తుమ్మల ని కలిసిన కురుమ సంఘం నేతలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సమక్షంలో ఖమ్మం నగర కురుమ సంఘం నేతలు హైద్రాబాద్ లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మరాటి రమేష్, కార్యదర్శి మాలిగ గౌరి శంకర్ లు ఖమ్మం నగర కురుమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం లో దొడ్డి కొమురయ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. కురుమ సంఘం పెద్దలు మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, కాటం యాదయ్య, గొరిగె నాగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలి

**ప్రజా సంఘాల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్.**

**ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**వివిధ పార్టీల నాయకుల డిమాండ్**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ఏప్రిల్ 24:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రజాసంఘాల అధ్యక్షుడు కంబలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ అన్నిరాజకీయ పార్టీలు నాయకులు ఉపాధ్యాయ సం ఘం నాయకులు వివిధ సంఘాలనాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివా ళులర్పించి ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు అనంతరం ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలోనిరసన కార్యక్రమం చేపట్టారు ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా32 డిమాండ్లతోసమ్మెచేస్తున్న ఆర్టీసీ కార్మికులు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని వాళ్లకు రావాల్సిన ఇంక్రిమెంట్లు తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వం కొ నుగోలు చేసే ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీకే ఇవ్వాలని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వవద్దని ఆర్టీసీలో ఖాళీ గా ఉన్నపోస్టులన్నీ తక్షణమే భర్తీ చేయాలని కార్మికులు 8 గంటలు చేయాల్సిన పని దా దాపు12 గంటలవరకు యాజమాన్యం కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారు అన్నారు కార్మికులకుఅదనం గా 1గంటపని చేపిస్తే వాళ్ళకి ఓటి డబ్బులు ఇవ్వాలి ప్రభుత్వంలోఏరకమైన ఎటువంటి వసతులు ఉ న్నాయో ఆర్టీసీ కార్మికులకు వర్తింపచేయాలి ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు మేనీ ఫేస్ట్ లో చెప్పి న విధంగా కార్మికులకు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును కల్పించాలి తక్షణమే ఆర్టీసీ కా ర్మికుల చేత ప్రభుత్వం చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షం లో ఆర్టీసీ కార్మికుల పక్షాన ఉద్యమం వేగవంతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సలాం వార్డు సభ్యుడు ఇమ్రాన్ ఖాన్ గుడిమల్ల చంద్రయ్యముదిరాజ్ వెదిరె రమణారెడ్డి ఇందిరమ్మకమిటీ సభ్యుడు కంబాలపల్లి బుగ్గరా ములు కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల కార్యదర్శి చిందం శ్రీశైలం ఎన్నుదుల సురేష్ మహమ్మద్ గలాబ్ బిజెపి పార్టీ నాయకులు కొంగర జనార్దన్ రెడ్డి పాండాల జంగయ్యగౌడ్ మెండు వెంకటరెడ్డి మాజీ వార్డుస భ్యుడు మంకువినోద్ సిపిఎం పార్టీ నాయకులు మాజీ.కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ యూసూఫ్ అలీ బద్దు విజయ్ కుమార్ డిఎస్ పి పార్టీ నాయకుడు వార్డుసభ్యుడు కొండిగారి శ్రావణ్ కుమార్ ఉపాధ్యాయ తపస్ సంఘం రంగారెడ్డి జిల్లాకార్యదర్శి పూజారి రమేశ ముదిరాజ్ తెలంగాణ ఉద్య మకారుడు ఆనంగల్ల పరమేష్ రిపోర్టర్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ప్రజాగలం దామెర భూపాల్ పెద్దలు రావుల చంద్రయ్య ఆర్టీసీ కార్మికులు లాలగారి గణేష్ బోయపల్లి జంగయ్య పం బల బుగ్గరాములు పంది జంగయ్య అనంగళ్ళ దేవరాజ్ బండకాడి జంగయ్య చీమర్ల కృష్ణ మా దపాకుల శేఖర్ దోమ జంగయ్యయాదవ్ బాలం బీరప్ప మహమ్మద్ హాశీజత్ రావుల యాదగిరి సిహెచ్ వెంకటేష్ బి ఐలయ్య నాగరాజు డి జంగయ్య తదితరులుపాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను తక్షణమే ఆదుకోవాలి

**మద్దతు ధర ఇచ్చే వరకు రైతన్నల పక్షమే : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మొక్కజొన్న రైతులను తక్షణమే ఆదుకోవాలి అని, తక్షణమే మద్దతు ధర ఇచ్చే వరకు రైతన్నల పక్షమే ఉండి ఉద్యమిస్తామని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహా ధర్నాను ఖమ్మం లో నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వరికి మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వం దిగి వచ్చి ఖమ్మం జిల్లాలో పండిన అన్ని పంటలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వండి వార్చినా వడ్డించడం చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ పోవాలి కేసీఆర్ రావాలి, రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో ఈ అరిష్టాలు జరుగుతున్నాయని ధ్వజం ఎత్తారు. మనిషిని మనిషి ముట్టుకునే పరిస్థితి లేని కరోనా లో కూడా ప్రతి గింజ కొనుగోలు చేసిన చరిత్ర కేసీఆర్ ది. షాపుల్లో లేని యూరియా యాపుల్లో లో ఎక్కడి నుంచి వస్తుంది. ఎప్పుడు కరెంట్ వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి దాపురించింది అని ఆరోపించారు. యూరియా ఇవ్వడం చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం,అన్ని కష్టాలు భరించి పంట పండిస్తే కొనుగోలు కేంద్రాలు కూడా తెరవట్లేదు.పార్టీలు మారడం తప్ప తుమ్మలకు ఏం అనుభవం ఉంది అని ప్రశ్నించారు పువ్వాడ అజయ్ కుమార్. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర రైతులు మంటలు మండిస్తారు. రైతులు ఎదురుదిరిగితే ఎట్లా ఉంటుందో మీకు తెలుసు, తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారు ఇప్పుడు కల్లకు కట్టినట్టు కనబడుతుంది అని చెప్పారు. తెలంగాణలో స్వర్ణ యుగం రావాలంటే మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి అని చెప్పారు. కమిషన్లు,పర్సంటేజ్ లు , భూముల మీదనే మంత్రులకు ఇంట్రెస్ట్ ఉంది. రైతు సమస్యల మీద మంత్రులకు ఇంట్రెస్ట్ లేదు అని దుయ్యబట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి ,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ,మాజీ చైర్మన్లు కూరాకుల నాఘభూషణం, ఆర్ జే సి కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, ఖమర్,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మండల అధ్యక్షులు అజ్మీరా వీరు నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది



గోదావరిఖని, నేటి శుభోదయ ::: చిన్నారుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా శుక్రవారం గోదావరిఖని పట్టణంలోని గంగానగర్లో ఉన్న శ్రీ అతిథి ఫంక్షన్ హాల్లో 4, 5 , 7వ డివిజన్లకు చెందిన అంగన్వాడి చిన్నారుల కోసం ప్రతం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా "స్కూల్ రెడీనెస్ మేళ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం చిన్నారుల్లో పాఠశాలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారి మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి దోహదపడే విధంగా ఆకర్షణీయంగా ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి 4వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు, 5వ డివిజన్ కార్పొరేటర్ మాటూరి సత్యప్రసాద్, 7వ డివిజన్ కార్పొరేటర్ వేగోలపు రమాదేవి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని సందర్శించారు. చిన్నారులతో మమేకమై వారి కార్యకలాపాలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. చిన్నారులకు ఆటపాటల ద్వారా నేర్పే విద్య వారి మేధస్సును పెంపొందించడంతో పాటు పాఠశాల వాతావరణానికి అలవాటు చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ ఆరు సంవత్సరాల లోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, అక్కడ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడి సేవలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగ పడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన రామగుండం సిడిపివో అలేఖ్య ని, అంగన్వాడి సూపర్వైజర్లను, అలాగే ప్రతం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ మిట్టపల్లి లిటిల్ ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన అంగన్వాడి టీచర్ల కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జనగామ–2 అంగన్వాడి టీచర్ బి. రాజ్యలక్ష్మి, తారకరామనగర్–2 టీచర్ బి. మంజుల, ఐబీ కాలనీ టీచర్ బి. సరోజ, జవహర్ నగర్ సెక్టార్ కే. నర్మద, కే. తిరుమల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సంబంధిత సెక్టార్కు చెందిన అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు మహేశ్వరంలో జరిగే హిందూ సమ్మేళనానికి ఆహ్వానం




( నేటి శుభోదయ మహేశ్వరం, ఏప్రిల్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం ప్రాంతంలో హిందూ సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్వహించబడుతున్న మహేశ్వరం లో జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి భక్తులు, ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ఈ సమ్మేళనం ద్వారా సమాజంలో ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణ, ధార్మిక చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక ప్రముఖులు, పండితులు, సామాజిక నాయకులు పాల్గొని ధర్మం, సంస్కృతి, దేశభక్తి వంటి అంశాలపై ప్రసంగాలు చేయనున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, యువతకు మార్గదర్శక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని తెలిపారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో ఇటువంటి సమ్మేళనాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.అందువల్ల మహేశ్వరం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సెషన్స్ కేసు గేలిచిన యువ న్యాయవాధి పంబా నాగేశ్వర రావు



ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: ఖమ్మం మహిళా కోర్టులో యువ న్యాయవాది పంబా నాగేశ్వర రావు సెషన్స్ కేసును గెలిచారు.ఫిర్యాదిదారు ఒక మండల స్థాయి అధికారిని కాగా, నిందితుడు కూడా ప్రభుత్వ ఉద్యోగి.అతనిపై అత్యాచారం, బలవంతపు గర్భస్రావం, మోసం మొదలైన 7 క్రిమినల్ సెక్షన్ల కింద మోపబడిన పలు అభియోగాల నుండి నిందితుడు నిర్దోషిగా విడుదలయ్యాడు.నిందితుని తరపున యువ న్యాయవాది పంబా నాగేశ్వర రావు వాదించి విజయం సాధిశీచారు. కాగా యువ న్యాయవాది పంబా నాగేశ్వర రావు ను బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాస రావు పలువురు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అభినందించారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**గర్భిణీలకు శ్రీమంతాలు, పోషకాహారంపై అవగాహన**



మంథని, ఏప్రిల్ –24,నేటి శుభోదయ:మంథని మండలం పరిధిలోని ఆరెంద గ్రామ అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించడమే కాకుండా, గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే గ్రామ సర్పంచ్ జాడి రామస్వామి, సెక్రటరీ చంద్రశేఖర్, వార్డ్ మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు హరిత, సంధ్య రాణి, రాజేశ్వరి, అంగన్వాడి హెల్పర్లు రాజమల్లు, విజయ, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ గుర్తుగా సర్టిఫికెట్లు అందజేసి వారిని అభినందించారు. పిల్లల విద్యా ప్రస్థానంలో ఇది ఒక ముఖ్య ఘట్టంగా నిలుస్తుందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. సర్పంచ్ రామస్వామి మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రం ద్వారా ఇలాంటి సామాజిక, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. చిన్నారుల ప్రాథమిక విద్యకు అంగన్వాడి కేంద్రాలు బలమైన పునాది వంటివని, వారి భవిష్యత్తు బలపడేందుకు ఈ తరహా గ్రాడ్యుయేషన్ కార్యక్రమాలు ప్రేరణనిస్తాయని అన్నారు. గ్రామ పంచాయతీ తరపున అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన సహకారం అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన పోషకాహారంపై వివరించారు. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఐరన్, ప్రోటీన్లు, విటమిన్లు అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణీలు పాటించాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య నియమాలు గురించి అవగాహన కల్పించారు.

# పువ్వాడ ఉదయ్ నగర్ లో అంతులేని అక్రమాలు

**– అధికారం మాటున సాగిపోతున్న అవినీతి– బలవుతున్న అమాయక ప్రజలు మరో**

**భాగోతం–వెలుగులోకి మరో కాంగ్రెస్ నాయకుని లీల –దృష్టి సారించని ఉన్నత అధికారులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కేంద్రం ఖమ్మం సమీపంలో గల రఘునాధపాలెం మండలంలో గల పువ్వాడ ఉదయ నగర్ లో అంతులేని అక్రమాలు , అధికారం మాటున సాగిపోతున్న అవినీతి , బలవుతున్న అమాయక ప్రజలు నిత్యం అనేక అవమానాలకు గురయ్యారు. ఈ దోపిడీ పై దృష్టి సారించని ఉన్నతాధికారులు. భూ దందా మాత్రం మూడు పూలు ఆరు కాయలు చందంగా యదేచ్ఛగా సాగిపోతూనే ఉంది. కారణం గత బిఆర్ఎస్ హయాంలో చెలరేగిపోయిన నాయకులే ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్ లో చేరి, మరోసారి పెత్తనం చలాయించడమే అని చెప్పక తప్పదు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుని మరో లీల , బాగోతం, ఇది అని బాధితుడు షేక్ లాల్ పాష ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మండలం ఎల్లంపేట గ్రామం నివాసి షేక్ లాల్ పాషా కాగా తమ బంధువు అయినా నాయకుడు ఇస్మాయిల్ ద్వారా పువ్వాడ ఉదయ నగర్ లో సర్వే నెంబరు 192 , ప్లాట్ నెంబరు 245 ను కొనుగోలు చేశారు. ఈ ప్లాటు యజమాని గంటల జయమ్మ గా వీరు సదరు కొనుగోలుదారుడు షేక్. లాల్ పాషా కు జయమ్మ పేరుతో వచ్చిన మా ఇంటి మంజూరు పత్రాన్ని చూపిస్తూ విక్రయం చేయడం జరిగింది. ప్రస్తుతం సదరు ప్లాటు 245 లో



మరొకరు నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇలాంటి పువ్వాడ ఉదయ నగర్ లో పదేపదే జరుగుతుండటం, తహశీల్దార్, కలెక్టరేట్, సి పి, స్థానిక పోలిస్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ అవి ఎప్పటికీ పరిష్కారం కావడం లేదు. ఇందులో విశేషం ఏమిటంటే ? సదరు ప్లాటు యజమాని జయమ్మ, ఈ క్రయవిక్రయాలు జరిగినప్పుడు కనిపించకపోవడం. అసలు జయమ్మ అనే మహిళ ఉందా ? లేకుంటే అలాంటి పేర్లతో ఉదయ్ నగర్ లో పార్టీల నాయకులు ,అధికారులు మిలాకత్ అయి ఇలాంటి పనులు చేస్తున్నారా అని అనుమానాలు కలుగుతున్నాయి. ప్రస్తుతం ఈ షేక్ లా ల్ పాషా ఆ ప్లాట్ లో పోయి నివసిద్దామన్న కుదరడం లేదు. పోనీ అమ్ముకుందామన్న వీలు పడటం లేదు. ఈ ప్లాటు క్రయవిక్రయంలో ప్రధాన పాత్ర పోషించిన సదరు ఇస్మాయిల్ అనే వ్యక్తి అందుబాటులో రావటం లేదని బాధితుడు ఆందోళన చెందుతున్నాడు. తనకు అమ్మినట్లు మరొకరికి ఈ ప్లాటును అమ్మినట్లు ఆయన ఆరోపిస్తూ సదరు ప్లాట్ లో నిర్మాణాలు కొనసాగుతున్న విషయాన్ని ప్రస్తావించగా, తానే అమ్మానని , ఒప్పుకొని దాని తాలూకు డబ్బులు తమకు ఇవ్వడం లేదని లాల్ పాషా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి బాధితులకు ఎప్పటికీ న్యాయం జరుగుతుందో ? జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి ఉదాంతాలపై ఉక్కు పాదం మోపితే గాని, ఇలాంటి అవినీతి, అక్రమాలు, భూదందాలు సమాప్తం అవుతాయి. లేకుంటే ఇదే తంతు అంతులేని కథలా సాగిపోతూనే ఉంటుంది.

## శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ" 10 లక్షల ఎక్స్గ్రేషియా

**వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం స్థానిక ఎమ్మెల్యే రూ"5 లక్షల ఆర్థిక సహాయ**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 24 నేటి శుభోదయ: వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ శంకర్ గౌడ్ తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.తీవ్ర గాయాలపాలైన శంకర్ గౌడ్‌ను వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఆసుపత్రికి తరలించారు, గురువారం గత రాత్రి హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించారు,ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట స్థానిక ఎమ్మెల్యే కు మరియు, ఆర్డీవోకు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను ఆర్డీవో ఉమారాణి శుక్రవారం పరామర్శించారు.అనంతరం ఆర్డీవో మీడియాతో మాట్లాడుతూ..వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ" 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటన చేశారు.అలాగే స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రూ" 5 లక్షల ఆర్థిక సహాయం అందించారు.రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ఆర్టీవో హామీ ఇచ్చారు.

## ప్రతిభకు మెచ్చి సైకిల్ గిఫ్ట్

**- సంభాని నగర్ స్కూల్ విద్యార్థినికి డీఈవో చైతన్య జైనీ ప్రత్యేక బహుమతి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక సంభాని నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని చిన్నారి అర్చనకు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ సైకిల్ గిఫ్టుగా ఇవ్వడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఇటీవల డీఈవో చైతన్య జైనీ సంభాని నగర్ పాఠశాలకు తనిఖీ కోసం వెళ్లినప్పుడు విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన పలు ప్రశ్నలను అడిగినప్పుడు పాఠశాల విద్యార్థిని అర్చన తడుముకోకుండా టక టకా సమాధానాలు చెప్పడం డీఈఓ ను మంత్రముగ్ధులను చేసింది. చిన్నారి అర్చన ప్రతిభను మెచ్చుకొని నీకేం కావాలో చెప్పు నేను నీకు గిఫ్టుగా ఇస్తాను అని చెప్పారు. ఆ తర్వాత గిఫ్ట్ విషయం అర్చన తమ పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయగా సైకిల్ కోసం డీఈఓ కు పాఠశాల ఉపాధ్యాయులు సమాచారాన్ని అందించారు. దీంతో డీఈవో చైతన్య జైనీ సైకిల్ కొనడానికి అవసరమైన పైకం 6500 రూపాయలను ఉపాధ్యాయులకు పంపించగా ఆ ధనంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ , పాఠశాల ఉపాధ్యాయురాలు సూర్య కుమారి, పర్వీన్, మీనా,విద్యార్థి అర్చనకు సైకిల్ కొనుగోలు చేసి అందించారు. దీంతో విద్యార్థిని అర్చనలో సంతోషం. పెల్లుబికింది. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు డీఈవో చైతన్య జైనీ మానవత్వంతో ప్రతిభకు చూపిన అభిమానం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వేసవి క్రీడల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ



వైరా నేటి శుభోదయ: బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ కేంద్రం స్థానిక ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో పిల్లలు ఆటల్లో శిక్షణ పొందటానికి మంచి కేంద్రంగా ఇండోర్ స్టేడియం ఉందని దీనిని ప్రతి తల్లిదండ్రులు తన పిల్లలను వేసవిలో ఆటల పట్ల శిక్షణ పొందే విధంగా చొరవ తీసుకోవాలని అనుసూచించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాప మురళీకృష్ణ, కోచ్ అంజాత్ పాషా పాల్గొన్నారు

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యం లో పేద విద్యార్థికి సైకిల్ వితరణ




వైరా నేటి శుభోదయ : గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా పుల్లారావు ఆధ్వర్యం లో లయన్ ఉండ్రు శ్యామ్ బాబు వరలక్ష్మి ల కుమార్తె ఉండ్రు అక్షర సిరి పుట్టినరోజు సందర్భం గా వైరా కు చెందిన 20 వ వార్డ్ విద్యార్థిని షేక్ సన కి సైకిల్ అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆదుకోవటం లో గ్రేట్ విజన్ క్లబ్ ముందు ఉంటుంది అని తెలిపారుఈ కార్యక్రమము లో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకరరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ ఉయ్యూరు రామకృష్ణ జాలా మహలక్ష్మిగోపి,నాగేశ్వరరావు,మెడికోస్ ఉండ్రు అజయ్ బాబు,రాశ్విక్ మరియు 20 వ వార్డ్ వాంకుడోత్ బిక్యా ఉపేంద్ర పృథ్వి ఖాజా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ నర్సయ్య గౌడ్



ఇబ్రహీం పట్నం ఏప్రిల్ 24(నేటి శుభోదయ ): ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామం బిజెపి భాగ్యనగర్ జిల్లా సెక్రటరీ, ఎలిమినేడు భూ పోరాట కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి గారు అనారోగ్యంతో హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిసి, మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారు స్వయంగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని వివరంగా తెలుసుకుని, ఉత్తమ వైద్యం అందించాలని సూచించారు. శ్రీకాంత్ రెడ్డి గారికి ధైర్యం నూరిపోసి, కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పించారు. శ్రీకాంత్ రెడ్డి గారు త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.

## శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**-మృతుని కుటుంబానికి భరోసా ఇచ్చిన బిజెపి పార్టీ**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 24 నేటి శుభోదయ: బలిదానం చేసుకున్న ఆర్టీసీ కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటానని బండి సంజయ్ భరోసా ఇచ్చారు. వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని చేస్తున్న ధర్నాలో తను పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో హత్య గావించిన అమరుడు ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది.ఆర్టీసీ కార్మకుల పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం అత్యంత బాధాకరం. పోలీసులు, ఆర్టీసీ జేఏసీ, కుటుంబ సభ్యుల చర్చలనంతరం, అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో వారి ఇష్టానుసారం అక్కడి నుండి వెనుదిరిగారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తూ, ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదు. మీ హక్కుల కోసం పోరాటం చేసి సాధించే వరకు మీకు అండగా బీజేపీ ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్మికురాలా పోరాడి తెలంగాణ తెచ్చుకున్న వాళ్ళం మనం. సమస్యలకు పరిష్కారం సాదించుకొలేమా, తొందర పడవద్దని మనవి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారప్రతినిధి డా,,వన్నాల వెంకటరమణ, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మరావు, కొండేటి శ్రీధర్, సీనియర్ నాయకులు రావు పద్మ, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా పదాధికారులు, జిల్లా నాయకులు మరియు అధికమొత్తంలో వరంగల్, కరీంనగర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలోని ఎస్బిఐ బ్యాంకు ప్రజలకు సరైన సేవలు అందించక ఇబ్బంది పెడుతున్నారు





మంథని,ఏప్రిల్-24, నేటి శుభోదయ:మంథని పట్టణంలోని బతుకమ్మ చౌరస్తాలో గల ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది సామాన్య ప్రజలకు సరైన సేవలు అందించక తీవ్ర ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులతో,ఆన్లైన్ చార్జీల పేరిట జీతాలు తీసుకుంటూ కస్టమర్లకు సరైన సేవలు మాత్రం అందివ్వడం లేదు. బ్యాంకు పని వేళలు 10:00 గంటలకి అయితే 10:30,11:00 కానిది బ్యాంకు లావా దేవీలు,సేవలు ప్రారంభించారు.రెండు గంటల నుంచి మూడు గంటల దాకా భోజన సమయం అని అంటారు.తీరా మూడు గంటలైనాక బ్యాంకు దగ్గరికి వెళ్తే నాలుగు గంటలకి లావాదేవీలు మొత్తం క్లోజ్ అవుతాయని సమాధానం ఇస్తారు.బ్యాంకు అధికారుల పని వేళలు 8 గంటలయితే కనీసం కస్టమర్లకు ఐదు గంటలు కూడా బ్యాంకు సిబ్బంది సేవలు అందివ్వట్లేదు.బ్యాంకు బయటనేమో కంప్యూటర్లు పనిచేయట్లేదు ఒక నోటీసు అంటిస్తారు.కంప్యూటర్లు మొత్తం అన్ని ఒకేసారి పని చేయకుండా పోతాయా,సరే ఏదైనా ఆన్లైన్ ప్రాబ్లం ఉంటే ఒక గంట రెండు గంటలు పడుతుంది.అంతేగాని రోజంతా పనిచేయకుండా మాత్రం ఉండదు కదా అని కస్టమర్లు బ్యాంకు సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు.ఇంకో ముఖ్యమైన విషయం ఏంటంటే ఒక నెలలో రెండో వారంలో సెకండ్ శనివారం బ్యాంకు హాలిడే ఉండేది కానీ ఇప్పుడు బ్యాంకు సిబ్బంది నాలుగో శనివారం కూడా హాలిడే అని వారే ప్రకటించుకొని చెబుతున్నారు.బ్యాంకు సిబ్బంది ప్రజలకు అందించే సేవలను మరిచి పని భారాన్ని తగ్గించుకోవడానికి ఈ కహానీలు చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారు. శుక్రవారం రోజున ఒక వృద్ధురాలు,వితంతు పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి దూర ప్రాంతం నుండి వచ్చిన ఒక వృద్ధురాలు అధికారుల చర్యల పట్ల తీవ్ర ఇబ్బంది పడింది.ఆరోగ్యం బాగా లేక,మందుల కొరకు బ్యాంకుకు వచ్చిన ఒక కస్టమర్ ను నాలుగు గాక ముందే డోర్లు క్లోజ్ చేసి ఇబ్బంది పెట్టారు.ఇదేం పద్ధతి అని ఒక విలేఖరి ప్రశ్నిస్తే కంప్యూటర్లు పనిచేయట్లేదు అని నిర్లక్ష్యంగా బ్యాంకు ఉద్యోగి సమాధానం ఇచ్చాడు.శనివారం రోజున నాలుగో శనివారం హాలిడే ఉంది కదా తర్వాత రోజేమో ఆదివారం ఆరోజు హాలిడే నే కదా అని ప్రశ్నిస్తే నిర్లక్ష్య ధోరణితో సమాధానం ఇచ్చాడు.రెండు రోజులు బ్యాంకు సెలవు దినాలు ఉన్నాయి కదా ఒక గంట పని చేయొచ్చు కదా అని అడిగితే బ్యాంకు లావాదేవీలు నాలుగు గంటల లోపే క్లోజ్ చేస్తాం.వినియోగదారులకు అందించే సేవల సమయాన్ని తగ్గించి సిబ్బంది పని చేస్తారట.బ్యాంకు అధికారుల ఇలాంటి నిర్లక్ష్యపు,బాధ్యత రాహిత్య చర్యల పట్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు పై స్థాయి మేనేజర్,సంబంధిత అధికారులు స్పందించి ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇలాంటి సమస్యలు పట్ల పరిష్కార మార్గం చూపాలని ప్రజలు సిబ్బందిని కోరుతున్నారు.

## వరంగల్ టెక్స్టైల్ పార్క్‌కు కేంద్రం భరోసా

**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పట్టుదల ఫలితం**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 24 నేటి శుభోదయ: వరంగల్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ త్వరితగతిన ప్రారంభం అయ్యేలా కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య లోక్‌సభలో రూల్ 377 కింద ప్రస్తావించారు. వరంగల్ అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మరోసారి తన సంకల్పబలం చాటారు. ప్రధానంగా పార్క్ త్వరితగతిన ప్రారంభం కావడానికి అవసరమైన ఆర్థిక, మౌలిక వసతుల మద్దతు పెంచాలని కేంద్రాన్ని ఎంపీ కోరారు. ప్రధాని మిత్ర పథకం కింద ఈ ప్రాజెక్ట్‌ను ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టం చేశారు.వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య వినతిపై స్పందించిన కేంద్ర టెక్స్టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్, ఇప్పటికే రూ.30 కోట్ల తొలి విడత నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. తదుపరి విడత నిధులు అర్హతల ప్రకారం విడుదల చేస్తామని వెల్లడించారు. పరిశ్రమలను ఆకర్షించేందుకు రూ.300 కోట్ల వరకు ఆకర్షణాత్మక ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి వివరించారు. పీఎల్ఐ, సమర్థ్ వంటి పథకాల ద్వారా కూడా యూనిట్లు లబ్ధి పొందగలవని సూచించారు.తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తామని కేంద్రం స్పష్టం చేసింది. అవసరమైన మేరకు అదనపు సహాయం ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపింది. ఇందులో భాగంగా కడియం కావ్య నిరంతర అనుసరణతో ఈ ప్రాజెక్ట్ వేగం పెరిగిందని . ఈ టెక్స్టైల్ పార్క్ ద్వారా వరంగల్‌లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని కావ్య స్పష్టం చేశారు.



गिरिराज सिंह
GIRIRAJ SINGH

वस्त्र मंत्री
भारत सरकार
MINISTER OF TEXTILES
GOVERNMENT OF INDIA

D.O. No. 01/6/2026-Infrastructure
Dated: 1? April, 2026

Respected Dr. Kadiyam Kavya Ji,
Namaskar,

Please refer to the matter raised by you under Rule 377 regarding enhanced financial and infrastructure support for full operationalisation of Kakatiya Mega Textile Park in Warangal, Telangana (PM MITRA Park, Telangana here after)

2. I have had the matter examined and would like to inform that the Government of India accords high priority to the development of integrated textile infrastructure and promotion of investment across the textile value chain, including in the State of Telangana. The PM MITRA Park, Telangana at Warangal is being developed by the Government of Telangana with active support from the Government of India under the PM MITRA Scheme.

3. Under the scheme, first instalment of Rs. 30 crore has been released to the project as Development Capital Support (DCS). Another tranche of installment will be released to the State Govt. once eligibility criteria for release of 2nd installment are fulfilled. The scheme also envisages a Competitive Incentive Support (CIS) of upto Rs. 300 crore per park as an incentive to manufacturing units to set up early in the park. The incentive is subject to fulfillment of conditions as outlined in detailed scheme guidelines.

4. In addition, this Ministry is also implementing several schemes to promote investment, infrastructure development and skill enhancement in the textile sector. These include the Production Linked Incentive (PLI) Scheme for Man-Made Fibre (MMF) apparel, fabrics and technical textiles and the SAMARTH Scheme for capacity building and skilling of workers. Eligible units may avail benefits under these schemes subject to fulfillment of the prescribed guidelines.

5. The Government remains committed to supporting the growth of the textile sector in Telangana and continue to work in close coordination with the State Government to facilitate infrastructure development, attract investment and generate employment in the PM MITRA Park, Telangana. Any proposals for additional support received from the State Government may be examined in accordance with extant policy and scheme guidelines.

With regards,

Yours sincerely,
(GIRIRAJ SINGH)

Dr. Kadiyam Kavya,
Member of Parliament (Lok Sabha)
403, Narmada Apartments, Dr B.D.Marg, New Delhi-110001.

Office : 'A'-Wing, Ground Floor, Udyog Bhawan, New Delhi-110011
Tel. : 23060582, 23061385, 23063121, Fax : 23063182
E-mail : minister.textiles@gov.in

## అశ్వారావుపేటలో 'ల్యాండ్ మాఫియా' పంజా

**సామాన్యుల కష్టార్జితానికి రక్షణ ఏది**

**అమ్మినవారే అక్రమార్కులతో చేతులు కలిపి మోసం!**

**సర్వే నెంబర్ల మాయాజాలంతో భూ కబ్జాకు యత్నం!**

**హైకోర్టును ఆశ్రయించిన కొనుగోలుదారులు!**



అశ్వారావుపేట ఏప్రిల్ 24 ( నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం కష్టపడి సంపాదించిన రూపాయి రూపాయి కూడబెట్టి, రిటైర్మెంట్ తర్వాతో లేదా పిల్లల భవిష్యత్తు కోసమో కొనుక్కున్న ఆస్తికి రక్షణ లేకుండా పోతోంది. చట్టంలోని లొ సుగులను,అధికారుల ఉదాసీన తను ఆసరాగా చేసుకుని అశ్వా రావుపేటలో ల్యాండ్ మాఫియా గద్దల్లా పొంచి ఉంది. తాజాగా వె లుగులోకి వచ్చిన ఓ భూ వివాదం స్థానికంగా కలకలం రేపుతోంది.ల అసలేం జరిగింది అశ్వారావుపేటకు చెందిన గొల్లపల్లి రామతులసి, చిలుకుబత్తుల నర సింహారావు అనే వ్యక్తులు 2015 లో సర్వే నెంబర్ 1244/3 లోని 14 కుంటల భూమిని దండాబత్తు ల వెంకట కృష్ణ వద్ద రూ. 18.20 లక్షలకు చట్టబద్ధంగా కొనుగోలు చే శారు. అప్పట్లో రెవెన్యూ యంత్రాం గం వీరికి పొజిషన్ సర్టిఫికేట్లు కూ డా జారీ చేసింది. ?అయితే, భూమి విలువ పెరగడంతో అమ్మిన వారే కక్కుర్తి పడి, స్థానిక అక్రమార్కు ల తో చేతులు కలిపారు. సర్వే నెంబ ర్ 1244/5 పేరుతో కొత్త డ్రామాకు తెరలేపి,బాధితులభూమి1244/3 దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కొనుగోలుదా రులు ఆరోపిస్తున్నారు.

### అధికారుల అండతోనే అక్రమ రిజిస్ట్రేషన్లు

ల్యాండ్ మాఫియా పథకం ప్రకారం సర్వే నెంబర్లను మారుస్తూ, లంచ గొండి అధికారుల సహకారంతో అ క్రమ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గత 11 ఏళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతు న్నా, తీర్పులు అనుకూలంగా వ చ్చినా క్షేత్రస్థాయిలో సమస్య పరి ష్కారం కాకపోవడం వెనుక పెద్ద తలకాయల హస్తం ఉన్నట్లు తెలు స్తోంది. ప్రస్తుతం ఈ వివాదం హైకో ర్టులో కేసు నం. 47/2026 నడు స్తోంది.

### కొనుగోలుదారుల ఆవేదన

మేము ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండి కష్టపడి సంపాదించిన డబ్బుతో ఈ భూమి కొన్నాం. అన్ని ఆధారాలు మా దగ్గర ఉన్నా, అక్రమార్కులు సర్వే నెంబర్ల మాయాజాలంతో మ మ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తు న్నారు. అమ్మిన వారే అక్రమార్కుల పక్షాన చేరి మమ్మల్ని మోసం చేస్తు న్నారు. ప్రభుత్వం, పోలీసులు స్పం దించి మా భూమి మాకు దక్కేలా చూడాలని గొల్లపల్లి రామతులసి, చిలుకుబత్తుల నరసింహారావు లు కోరుతున్నారు.

### తక్షణ చర్యలు అవసరం

అశ్వారావుపేటలో వేళ్లూనుకున్న ల్యాండ్ మాఫియా ఆగడాలకు అ డ్డుకట్ట వేయాల్సిన బాధ్యత రెవె న్యూ మరియు పోలీస్ యంత్రాం గంపై ఉంది. డబ్బులు చెల్లించి హ క్కులు పొందిన సామాన్యులకు అ న్యాయం జరిగితే, వ్యవస్థపై ప్రజ లకు నమ్మకం పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పక్కాగా సర్వే నిర్వహించి, అక్ర మార్కులపై కఠిన చర్యలు తీసుకో వాలని స్థానికులు, భూమి కొను గోలుదారులు కోరుతున్నారు.

### రెవెన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదు!



2015వ సంవత్సరంలో దండ బ త్తుల వెంకటకృష్ణ వద్ద నుండి కొ నుగోలు చేసిన 14 గుంటల భూ మిలో 1244/3 సర్వే నెంబర్ కు సంబంధంలేని సోమిశెట్టి నరసిం హారావు, బత్తిని పార్థసారథి లు మా భూమి లోకి అక్రమంగా చొర బడ్డారని లెవెలింగ్ ట్రాక్టర్ తో మా భూమి లోకి ప్రవేశించి పనులు చే యడం చట్టరీత్యా నేరమని, వారి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశా మని గొల్లపల్లి రామ తులసి లక్ష్మీ నరసింహ గౌడ్, చిలుకుబత్తుల నరసింహారావు లు తెలిపారు. 2015 మే 25 న 14 కుంటల భూ మిని మాకు అమ్మి స్వాధీన పరిచి ఇప్పుడు వేరే వారికి కొ మ్ము కాస్తు న్న దండా బత్తుల వెంకటకృష్ణ పై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

### హైకోర్టును ఆశ్రయించిన కొనుగోలుదారులు

1244/3 సర్వే నెంబరులో 14 కుంటల భూమిని మాకు అమ్మి స్వాధీనపరిచి 18లక్షల ఇరవై వేలు డబ్బులు తీసుకుని అక్రమార్కుల కు కొమ్ముకాస్తున్న దండాబత్తుల వెంకట కృష్ణ పై హైకోర్టులో కేసు వేశామని, ఎవరికైనా సందేహాలు ఉంటే హైకోర్టులో తేల్చుకోవాలని, మా భూమి లోకి వచ్చి వివాదాలు సృష్టిస్తే చూస్తూ ఊరుకునేది లేదని గొల్లపల్లి రామ తులసి లక్ష్మీనరసిం హ గౌడ్, చిలుకుబత్తుల నరసింహా రావు లు స్పష్టం చేశారు.

## ఖమ్మం లో పలువురికి ఎంపీ రవిచంద్ర పరామర్శ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల కాలంలో ఖమ్మం నగరంలో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం పరామర్శించారు. దంసలాపురం లోని అగ్రహారంలో నివాసం ఉండే ఆళ్ల వెంకటరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన



కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనయులు శేష వర్ధన్ రెడ్డి, అంజిరెడ్డి, అల్లుళ్లు బీరెడ్డి నాగచంద్రారెడ్డి, సత్య వర్ధన్ రెడ్డిలను ఓదార్చి, సానుభూతి తెలిపారు. అనంతరం శ్రీరామ్ హిల్స్ లో నివాసముండే కమర్తపు బతుకమ్మ కొద్ది రోజుల క్రితం చనిపోగా ఆమె తనయులు కమర్తపు మురళి, రవిందర్, కుటుంబ సభ్యులు కూరపాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ కూరపాటి ప్రదీప్ లను ఓదార్చి, సానుభూతి తెలిపారు. అనంతరం మధిరలో నివాసముండే తన సమీప బంధువు ఆది వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయ్) ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి అంజలి ఘటించారు. అనంతరం ఆయన కుమారులు, కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమాల్లో ఎంపీ రవిచంద్ర వెంట మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేటర్లు సాగర్, గుణ చరిత్, మహేష్ తదితరులు ఉన్నారు.



## మున్నూరు కాపుల జనాభా తగ్గింపు
# రాజకీయ కుట్ర రీ సర్వేకు డిమాండ్..

**ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి రాష్ట్రవ్యాప్తంగా కదలిక..త్వరలో మున్నూరు కాపుల గర్జన..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. మున్నూరు కాపుల జనాభా సంఖ్యను కావాలనే తగ్గిస్తూ వారి రాజకీయ, సామాజిక హక్కులను దెబ్బతీయడానికి కుట్రలు జరుగుతున్నాయని మున్నూరు కాపు రాష్ట్ర సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జనాభా లెక్కలను వెంటనే సరిచేసి, సమగ్ర రీ-సర్వే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సంఘం తీర్మానం చేసింది. శుక్రవారం చందానగర్‌లోని సుప్రజా హోటల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు అధ్యక్షతన 33 జిల్లాల అధ్యక్షులు, ఇన్‌చార్జిల శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు ఎదుర్కొంటున్న సమస్యలు, జనాభా లెక్కల సేకరణ, జిల్లా సదస్సుల నిర్వహణ, ఆత్మగౌరవ భవన నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్నూరు కాపుల ఆత్మగౌరవానికి భంగం కలిగితే సహించబోమని, ప్రతి పటేల్ చైతన్యంతో ప్రభుత్వ విధానాలను ఎదుర్కొంటారని పలువురు వక్తలు స్పష్టం చేశారు. కోకాపేటలో ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో ఆత్మగౌరవ భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, ఇందుకు గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరిని చైతన్యపరచాలని నిర్ణయించారు. రాష్ట్ర జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాష్ మాట్లాడుతూ.. అన్ని జిల్లాలలో సదస్సులు నిర్వహించి మన లెక్కలు మనమే" సేకరించి ప్రభుత్వానికి నివేదికగా సమర్పించాలని సూచించారు.



సీనియర్ జర్నలిస్ట్, ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు రమేష్ హజారి మాట్లాడుతూ.. కుల అస్తిత్వం ప్రస్తుత పరిస్థితుల్లో వ్యక్తుల గుర్తింపుగా మారిందని, గ్రామస్థాయి నుంచి సమాజాన్ని చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలైన బోధించు .. సమీకరించు..పోరాడు మార్గంలో సంఘం కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అలాగే "పటేల్" అనే గుర్తింపును పేరుకు చివర చేర్చుకోవడం ద్వారా కుల గౌరవాన్ని నిలబెట్టుకోవాలని, ఈ దిశగా "పటేల్ నామకరణ మహాసభ"ను భారీగా నిర్వహించాలని ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గాలి అనిల్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్, తూడి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి సత్యనారాయణతో పాటు పలువురు రాష్ట్రస్థాయి నేతలు, జిల్లా అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, కుల ప్రముఖులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పై టి ఆర్ పి రంగారెడ్డి జిల్లా నాయకుల ఆందోళన మియాపూర్ డిపో వద్ద ధర్నా..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ: ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి) రంగారెడ్డి జిల్లా నాయకులు మియాపూర్ బస్ డిపో 1 ౘ 2 వద్ద భారీగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్ మాట్లాడుతూ, శంకర్ గౌడ్ మృతి అత్యంత దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల భద్రత, సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. అలాగే బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు టి ఆర్ పి పార్టీ పోరాడి అండ గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు పొనుగోటి సందీప్, శాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న
# చిర్రా రవీందర్ యాదవ్..

**శ్రీవారి సేవలో పాల్గొని ప్రత్యేక మొక్కులు చెల్లింపు.**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ: తిరుమల శ్రీవారిని భారాస సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారి సేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థ ప్రసాదాలను వేద పండితులు చిర్రా రవీందర్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో రాబోయేది భారాస ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. జగిత్యాల సభతో కాంగ్రెస్ ఓటమి మొదలైందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలే చిత్తు చిత్తుగా ఓడించే పరిస్థితులు ముందు ముందు ఉన్నాయన్నారు. భారాస అధినేత కేసీఆర్ ను మరోసారి ప్రజలు సీఎంగా చూడాలని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ ను అభివృద్ధి చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని మండిపడ్డారు. భాగ్యనగరం ప్రతిష్ఠతను దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ చేసిన అభివృద్ధే చిరస్థాయిగా నిలుస్తుందని, ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.

## మహిళా రిజర్వేషన్ల ను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ మహా ర్యాలీ, ధర్నా..



రామచంద్రపురం నేటి శుభోదయ: 33% మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నగర జి హెచ్ ఎం సి ప్రధాన కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి ఇందిర పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో మహిళా ఆగ్రహ సభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు , కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ కుమార్, ఎంపీలు డాక్టర్ కె. లక్ష్మణ్ , డి కె అరుణ , ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే , శాసన సభ పక్ష నాయకులు మహేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పిలుపుమేరకు భారతి నగర్ డివిజన్ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, మాజీ డివిజన్ అధ్యక్షులు నంద రెడ్డి, రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతి నగర్ బిజెపి మహిళా మోర్చా సభ్యులు, డివిజన్ నుండి మూడు బస్సులలో లో మహిళలు ఇందిరా పార్క్ లో జరిగిన మహిళా ఆగ్రహ సభలో పాల్గొనడం జరిగింది,ఈ కార్యక్రమంలో భారతీయ నగర్ డివిజన్ నుండి కంజర్ల సునంద, రాజేశ్వరి, గీత ,మధు, మల్లేశ్వరి, అనిత, లక్ష్మి మరియు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున భారతీయులకు డివిజన్ నుండి మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా నాయకులు మాట్లాడుతూ 33% మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ అసలు మహిళల శత్రువు అని, సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నప్పుడు మహిళల కోసం ఒక్క చట్టం కూడా చేయని కాంగ్రెస్, ఇప్పుడు నాటకాలు ఆడుతోందని, ప్రధాని నరేంద్ర మోదీ మహిళా సాధికారత కోసం దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తుంటే, కాంగ్రెస్ మాత్రం అడ్డంకులు సృష్టిస్తోందని,మహిళల శక్తి అంటే ఏమిటో చూపించే సమయం వచ్చిందని, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ మహిళా సాధికారత, మహిళల హక్కుల కోసం పోరాడుతూనే ఉంటామని చెప్పారు.

# టిఎంసికి షాక్ ఇచ్చిన ఝుల్మురి

కృష్ణానగర్ : పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ నేడు కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి -- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝుల్ (మసాలా) టిఎంసిని తాకింది- అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు.

# మోడీ వ్యతిరేకులు ఓడారా లేక గెలిచారా?





చట్టసభల్లో 33% సీట్లు మహిళలకు రిజర్వు చేయడానికి ఉద్దేశించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడం దేశంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ బిల్లును లోక్‌సభలో గట్టెక్కించుకోవడానికి ప్రధాని మోదీ శతవిధాల ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ బిల్లు ఆమోదం పొందడానికి సహకరించిన వారి పేర్లతో ధన్యవాదాల పోస్టర్లను ప్రభుత్వమే ముద్రిస్తుందని, ఈ బిల్లు క్రెడిట్ తామే తీసుకోవచ్చని లోక్‌సభ ప్రతిపక్ష సభ్యులకు ఒక ఆఫర్ కూడా ఆయన ఇచ్చారు. మోదీ మనుగడే గిట్టని ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ తమ పార్టీ లోక్‌సభ ఎంపీలకు సరైన మార్గ నిర్దేశం చేసి ఓటింగ్‌కు తీసుకొచ్చారు. ఈ బిల్లు వీగిపోవడానికి మోదీ వ్యతిరేక పక్షాలన్నీ కలిసికట్టుగా పనిచేశాయి. ఈ విషయంలో ప్రతిపక్షాల పట్టుదలను శ్లాఘించవలసిందే. తమ పట్టుదలతో ప్రజాస్వామ్యం బతికిందని, రాజ్యాంగం రక్షించబడిందని ప్రతిపక్షాల నాయకులు పెద్ద పెద్ద మాటలు మాట్లాడడం మొదలుపెట్టారు. వాస్తవంగా ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యాన్ని ఓడించాయి. ప్రతిపక్ష నాయకులు మోదీపై వ్యతిరేకతతో ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకు తిలోదకాలు ఇవ్వడం రాజ్యాంగ పరిరక్షణ అవుతుందా

### మహిళా బిల్లుకు 30 ఏళ్లు..

ఇక వాస్తవ విషయానికి వస్తే, ఈ రాజ్యాంగ సవరణకు తగినంత సంఖ్యాబలం లేకపోయినప్పటికీ మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా డీలిమిటేషన్ బిల్లుతో కలిపి లోక్సభలో ప్రవేశపెట్టడం ద్వారా మోదీ అమిత్ షాల రాజకీయ చతురత స్పష్టమైంది. ఈ బిల్లు సభ ఆమోదం పొందితే ఒక ప్రయోజనం. ఓడిపోతే మరొక ప్రయోజనం మోదీ ప్రభుత్వానికి ఒనగూడుతుందనేది కాదనలేని సత్యం. మహిళా రిజర్వేషన్ల చట్టానికి ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ వ్యతిరేకం అనే భావం చదువుకున్న మహిళలపై కొంత ప్రభావం చూపుతుందనడంలో అవాస్తవికత లేదు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో మహిళా ఓటర్ల ఆలోచన విధానంపై దీని ప్రభావం తప్పకుండా ఉంటుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రను ఒకసారి పరిశీలిస్తే- 1996లో నాటి ప్రధానమంత్రి దేవగౌడ నాయకత్వంలో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ చట్టం వల్ల అగ్రకుల మహిళలు మాత్రమే ప్రజాప్రతినిధులుగా ఎన్నికౌతారని, లల్లూ ప్రసాద్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్ ఈ బిల్లును అడ్డుకున్నారు. వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో మూడుసార్లు ఈ బిల్లును ప్రవేశపెట్టాలని చూసినా కాంగ్రెస్ పార్టీ మోకాలు వడ్డడంతో వీలు కాలేదు. చివరికి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఈ బిల్లుపై రాజ్యసభ ఆమోదాన్ని తీసుకున్నా, లోక్‌సభ ఆమోదించలేదు.

### బీజేపీ, లెఫ్ట్ ఆలోచన ఒక్కటే.. కానీ..!

రాజకీయాలను పక్కనపెట్టి మాట్లాడితే.. మహిళల సాధికారత విషయంలో బిజెపి, వామపక్ష పార్టీల నాయకుల ఆలోచన ఒకే విధంగా ఉంది. కానీ రాజకీయపరంగా ఇవి రెండు శత్రుపక్షాలు. సుదీర్ఘకాలం ఈ దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ప్రయత్నించి ఉంటే, మహిళా రిజర్వేషన్ చట్టం ఎప్పుడో అమలులోకి వచ్చేది. షాబానో కేసు విషయంలో, ట్రిపుల్ తలాక్ చట్టం రద్దు విషయంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మహిళల ప్రయోజనాలకు ఎలా గండి కొట్టిందో తెలిసిందే.

### రాజ్యాంగంలోనే డీలిమిటేషన్ నిబంధనలు

ఇక డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల వాదనను కాంగ్రెస్ పార్టీ సమర్థించడం, ఆ పార్టీ నైతిక పతనానికి పరాకాష్టగా భావించాలి. జనాభా ప్రాతిపదికన పార్లమెంటు స్థానాలు నిర్ణయించబడాలని రాజ్యాంగంలో నిబంధనలు పెట్టింది కాంగ్రెస్ పార్టీ గొడుగు కింద పనిచేసిన రాజ్యాంగ నిర్మాతలే అనే వాస్తవాన్ని మరువకూడదు.

ఉత్తరాది రాష్ట్రాల వారికి పార్లమెంటు సీట్లు పెరిగితే, దక్షిణాది రాష్ట్రాలపై పెత్తనం ఉంటుందని కొంతమంది రాజకీయ నాయకులు చేసే వాదన పసలేనిది. ఢిల్లీకి 7 పార్లమెంటు సీట్లు, హైదరాబాదుకు మాత్రం రెండు పార్లమెంట్ సీట్లే. ఇవి రెండు మహానగరాలే. ఇందులో వ్యత్యాసం ఎందుకు ఇక ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమలో ఎమ్మెల్యే సీట్లు తక్కువ కోస్తాలో ఎమ్మెల్యే సీట్లు ఎక్కువ. ఈ విధమైన వ్యత్యాసాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుంది అని ఎవరైనా వాదించగలరా జనాభాను తగ్గించుకున్నందుకు దక్షిణాది రాష్ట్రాలకు 'పనిష్మెంట్'అన్యాయం, ద్రోహం వంటి మాటలను దక్షిణాదిలో కొందరు నాయకులు ఉపయోగిస్తూ ఉత్తర, దక్షిణాది ప్రాంతీయ బేధాలను సృష్టించే ప్రయత్నం చేయడం క్షంతవ్యం కాదు.

### నేతలకు తప్ప మరే ప్రయోజనం లేదు

కుటుంబ నియంత్రణ విషయంలో ఆరోగ్య శాఖ హిందువుల దగ్గరికి వెళ్లి కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌పై ఒత్తిడి తెస్తుంది. ఇస్లాం సమాజంపై ఆ ఒత్తిడి ఉండదు. కుటుంబ నియంత్రణను పాటించాను కాబట్టి రాజ్యాంగ విరుద్ధంగా సౌకర్యాలు కావాలని ఎవరైనా కోరుతారా దక్షిణాది రాష్ట్రాల నాయకుల వాదన ఈ కోవలోకి వస్తుంది. లోకసభ సీట్లు పెరిగితే అన్ని రాజకీయ పార్టీలు ప్రయోజనం పొందాలని చూస్తున్నాయి. వాస్తవంగా డీ లిమిటేషన్ ప్రక్రియ వల్ల రాజకీయ నాయకులకు తప్ప దేశ ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదు. కోటాను కోట్లు ప్రజల కష్టార్జితమైన పన్నుల నుండి పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలు, వినోదాలకు ఖర్చు చేయవలసి ఉంటుంది. ప్రజల ఆలనా పాలన చూడటానికి స్థానిక సంస్థల ప్రభుత్వాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఉండనే ఉన్నాయి. లోక్సభ సీట్ల పెంపుపై అనవసర రాద్ధాంతం, రచ్చ, చర్చ ఎందుకు ఈ కోణంలో ఈ దేశ హితాన్ని కోరే ప్రజలు ఆలోచిస్తే, రాజకీయ నాయకులకు కొంతైనా జ్ఞానోదయం అవుతుందేమో! దేనికైనా కాలం కలిసి రావాలి!

# గెలిచిన సమాఖ్య స్ఫూర్తి.. కొంపముంచిన అతివిశ్వాసం!

భారత పార్లమెంట్‌లో మొన్న చోటుచేసుకున్న 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించిన పరిణామాలు దేశ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచాయి. లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందడంలో ప్రభుత్వానికి ఎదురైన విఫలం సాధారణ సంఖ్యాబలం లోపం మాత్రమే కాకుండా, లోతైన వ్యూహాత్మక లోపాలను బహిర్గతం చేసింది. మహిళా రిజర్వేషన్ వంటి సున్నితమైన సామాజిక అంశాన్ని నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడం, ప్రాంతీయ సమతుల్యతపై ఆందోళనలు రేకెత్తించడం, ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడం వంటి పరిణామాలు ఈ ఓటింగ్‌కు విస్తృత రాజకీయ ప్రాధాన్యతను తీసుకువచ్చాయి. ఏదేమైనా ఈ ఘటన సమాఖ్య స్ఫూర్తి, రాజ్యాంగ పరిరక్షణ, రాజకీయ సమన్వయం ఎంత ముఖ్యమో మరోసారి గుర్తు చేసింది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడం ఎన్డీయే ప్రభుత్వ వ్యూహాత్మక తప్పిదం. రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో ప్రభుత్వం విఫలమవ్వడం వెనుక అనేక రాజకీయ పొరపాట్లు ఉన్నాయి.. ఇదే ప్రతిపక్షాలకు ఒక ఆయుధాన్ని అందించింది.

### సమాఖ్య సమతుల్యతను కాపాడి..

రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 నిబంధనలు ఇక్కడ అత్యంత కీలకం. రాజ్యాంగ రూపకర్తలు సమాఖ్య స్ఫూర్తిని రక్షించడానికి, ఏ ఒక్క పార్టీ కూడా రాజ్యాంగాన్ని ఏకపక్షంగా మార్చకుండా ఉండటానికి 'ప్రత్యేక మెజారిటీ' (మూడింట రెండు వంతుల మెజారిటీ) నిబంధనను చేర్చారు. ఈ నిబంధన ప్రాముఖ్యత ఈ ఓటింగ్‌లో స్పష్టంగా కనిపించింది. కేవలం సంఖ్యాబలం ఉన్నంత మాత్రాన సమాఖ్య వ్యవస్థ ప్రాతిపదికలను మార్చడం సాధ్యం కాదని ఈ ఫలితం నిరూపించింది. రాజ్యాంగ రూపకర్తలు ఆశించిన సమాఖ్య సమతుల్యతను కాపాడటంలో ఈ మూడింట రెండు వంతుల మెజారిటీ నిబంధన రక్షణ కవచంలా నిలిచింది. నిజానికి ప్రభుత్వం తన సొంత సంఖ్యాబలంపై ఉన్న అతివిశ్వాసంతో ప్రతిపక్షాలను, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలను సంప్రదించకుండా ఏకపక్షంగా ముందుకు సాగింది. ఈ పరిణామం భారత రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీల అనివార్యతను మరోసారి చాటిచెప్పింది.

### భయాలను పోగొట్టడంలో విఫలమవ్వడంతో..

జాతీయ పార్టీలు రాష్ట్రాల ప్రయోజనాలను విస్మరించినప్పుడు




ప్రాంతీయ పార్టీలే సమాఖ్య వ్యవస్థకు కాపలాదారులుగా నిలుస్తాయని ఈ ఓటింగ్ ఫలితం స్పష్టం చేస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా విపరీతంగా పెరిగింది. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేశాయి.. సీట్ల సంఖ్యను కేవలం జనాభా ప్రాతిపదికన పెంచడం దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాముఖ్యతను గణనీయంగా తగ్గిస్తుంది. ఈ సహేతుకమైన భయాన్ని ప్రాంతీయ పార్టీలు సమర్థవంతంగా సభలో వినిపించాయి. నిజానికి అభివృద్ధి, జనాభా నియంత్రణ మధ్య ఉన్న ఈ వైరుధ్యాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. జనాభా నియంత్రణ సాధించిన రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సింది పోయి వాటి రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య విరుద్ధం. ఉత్తరాది రాష్ట్రాల్లోని జనాభా పెరుగుదల ప్రాతిపదికన లోక్‌సభ స్థానాలను పెంచితే భవిష్యత్తులో దేశ రాజకీయ గమనాన్ని కేవలం కొన్ని రాష్ట్రాలే శాసించే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ఈ భయాలను పోగొట్టడంలో విఫలమవ్వడం వల్లే ప్రాంతీయ పార్టీలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఏకతాటిపైకి వచ్చాయి. విప్ జారీ చేసినప్పటికీ అధికార కూటమిలోని కొందరు సభ్యులు ఓటింగ్‌కు గైర్హాజరు కావడం ప్రభుత్వ సమన్వయ లోపాన్ని బహిర్గతం చేస్తోంది.

### బీజేపీ వ్యూహానికి గండికొట్టిన ప్రతిపక్షాలు..

ఈ వైఫల్యం భవిష్యత్తులో ఎన్డీయే ప్రభుత్వానికి అనేక సవాళ్లను విసురుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు, పునర్విభజన బిల్లులు ఇప్పుడు ఉపసంహరణకు గురవ్వడం వల్ల ప్రభుత్వం మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధితో లేదనే ప్రచారం పెరిగే అవకాశం ఉంది. రాజకీయ వర్గాల విశ్లేషణ ప్రకారం బీజేపీ ఈ మహిళా బిల్లును 2028 ఎన్నికలలో ఒక ప్రధాన రాజకీయ ఆయుధంగా వాడుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. అయితే ప్రస్తుత ఓటమి ఆ వ్యూహానికి గండికొట్టింది. 2026 తర్వాత జరగాల్సిన పునర్విభజన ప్రక్రియ ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఇది ఉత్తర-దక్షిణ రాష్ట్రాల మధ్య రాజకీయ విభజనను మరింత పెంచవచ్చు. రాజ్యాంగ సవరణలు చేయడానికి అవసరమైన నైతిక బలం, సంఖ్యాబలం ప్రభుత్వం వద్ద లేదనే సందేశం దేశవ్యాప్తంగా వెళ్తుంది. ఇది రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఒక గొప్ప అవకాశంగా మారుతుంది. ముమ్ముందు ఇలాంటి పరాభవాలు ఎదురుకాకుండా ఉండాలంటే ఎన్డీయే ప్రభుత్వం తన పనితీరులో మౌలిక మార్పులు చేసుకోవాలి.

### రాజకీయ ప్రయోజనాలకు వాడొద్దు!

ముందుగా ఏకపక్ష నిర్ణయాల సంస్కృతిని వీడి సహకార సమాఖ్య స్ఫూర్తిని అలవరచుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజనపై తలెత్తిన చిక్కుముడులను విప్పడానికి ఒక 'ఉన్నత స్థాయి స్వతంత్ర కమిషన్' ఏర్పాటు చేయాలి. ఈ కమిషన్ కేవలం జనాభానే కాకుండా ఆర్థికాభివృద్ధి, విద్య, జనాభా నియంత్రణ, సామాజిక సూచికలను పరిగణనలోకి తీసుకొని సీట్ల కేటాయింపుపై సిఫార్సులు చేయాలి. ఏదైనా కీలక బిల్లును ప్రవేశపెట్టే ముందు అఖిలపక్ష సమావేశాలు నిర్వహించి ప్రాంతీయ పార్టీల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలి. దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో అన్యాయం జరగదనే రాజ్యాంగపరమైన హామీని ఇవ్వాలి. అలాగే మహిళా రిజర్వేషన్ అంశాన్ని పునర్విభజన నుండి వేరు చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ సవరణలను వాడుకోవడం మానేసి జాతీయ ప్రయోజనాల కోసం ఏకాభిప్రాయ సాధన వైపు అడుగులు వేయాలి. పార్లమెంటరీ కమిటీల ద్వారా బిల్లులను నిశితంగా పరిశీలింపజేసి లోపాలను ముందే సరిదిద్దుకోవాలి. కేవలం అంకెలను చూసి మురిసిపోకుండా ప్రజాస్వామ్యబద్ధమైన ఆమోదం కోసం ప్రయత్నించాలి. అప్పుడే ప్రభుత్వం తన కోల్పోయిన ప్రతిష్టను తిరిగి సంపాదించుకోగలదు. రాజ్యాంగ సవరణ అనేది కేవలం చట్టం చేయడం కాదు. అది దేశ భవిష్యత్తును నిర్దేశించే పవిత్ర ప్రక్రియ అని పాలకులు గుర్తించాలి.

# డొనాల్డ్ ట్రంప్ వైఖరి ప్రపంచానికి ఇచ్చే హెచ్చరిక





ప్రపంచ చరిత్రలో అధికారం మనిషిని ఎంతగా విధ్వంసం చేయగలదో తెలుసుకోవాలంటే, డొనాల్డ్ ట్రంప్‌ను చూస్తే చాలు.. ఆయన కేవలం అమెరికా అధ్యక్షుడు మాత్రమే కాదు, ఒక పెద్ద అద్దం పట్టుకున్న వ్యక్తి. ఆ అద్దంలో ఆయనకు తన తప్ప మరెవరూ కనిపించరు. తనకు నోటికి వచ్చినట్లు మాట్లాడటం, తనకు తోచినట్లు ప్రవర్తించడం, తనకు నచ్చిన వారిని మిత్రులుగా, తనను విమర్శించిన వారిని శత్రువులుగా మార్చుకోవడం.. ఇది ట్రంప్ సహజ జీన్స్ లక్షణం. రాజకీయ జీవిత సారాంశం కూడా..

### ఏసుక్రీస్తుగా చిత్రణ..

ఇటీవల వాటికన్ సిటీలో జరిగిన ఘటన ట్రంప్ నిజ స్వరూపాన్ని ప్రపంచానికి మరోసారి చాటిచెప్పింది. పోప్ లియో-14, ప్రపంచ శాంతి కోసం తపించే ఒక నిర్మలమైన ఆధ్యాత్మిక నాయకుడు. ఆయన ఇరాన్‌తో యుద్ధం మానుకోవాలని, అధికారం ఉన్నవారు శాంతి మార్గాన్ని ఎంచు కోవాలని ఎవరి పేరూ ప్రస్తావించకుండా హితవు చెప్పారు. ఆ మాటలు సాధారణ వ్యాఖ్యలు.. కానీ ట్రంప్ వాటిని తనకు వ్యతిరేకంగా తీసుకున్నారు. ఆ తర్వాత జరిగినదంతా .. పోప్‌ను "బలహీనుడు, దుర్బలుడు" అనడం, "ఇరాన్ దగ్గర అణుబాంబు ఉండటాన్ని సమర్థిస్తున్నారు" అని ఆరోపణలు చేయడం, చివరికి తనను తాను ఏసు క్రీస్తుగా (ఏఐ) చిత్రాలతో చిత్రీకరించుకోవడం.. ఇది ఒక మానసిక అస్థిరతకు నిదర్శనం కాదా?

### ప్రతిదీ వివాదాస్పదమే..

ఇది కేవలం ఒక వ్యక్తి విమర్శ కాదు. ఇది ఒక పాఠం. ఒక దేశ అధ్యక్షుడు ఎలా ఉండకూడదు, ఒక నాయకుడు ఎలా ప్రవర్తించకూడదు, ఒక మనిషి ఎంతగా పతనం చెందగలడు అనేదానికి డొనాల్డ్ ట్రంప్ జీవితం ఒక కేస్ స్టడీ. ట్రంప్ జీవితంలోని ప్రతి అంశం.. ఆయన పెంపకం, వ్యాపార చరిత్ర, వ్యక్తిగత జీవితం, నైతిక విలువలు, రాజకీయ నిర్ణయాలు, అంతర్జాతీయ సంబంధాలు, మహిళల పట్ల వైఖరి, నోటి దురుసుతనం, చట్టపరమైన వివాదాలు ఇలా... ప్రతిదీ వివాదాస్పదమే.

### పోప్‌పై దాడి.. బలహీనుడెవరు?

ట్రంప్ పోప్‌ను 'బలహీనుడు' అని విమర్శించారు. ఇది ఎంత హాస్యాస్పదమైన విమర్శ? పోప్ లియో తన జీవితంలో ఎన్నో ప్రాణాపాయాలను ఎదుర్కొన్నారు.. ఆయన యుద్ధ ప్రాంతాలను సందర్శించారు. ఆయన మాఫియా నుండి బెదిరింపులు అందుకున్నారు. ఆయన దేశాల అధినేతలతో గట్టిగా మాట్లాడతారు.. అలాంటి వ్యక్తి బలహీనుడు ఎలా అవుతాడు? ఒక వ్యక్తి తన చేతిలో అణ్వాయుధం లేకుండా, తన వెనుక సైన్యం లేకుండా, ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాల అధినేతలను నిలువరిస్తే, అతడు బల హీనుడా? లేదు, అతడు నిజమైన బలవంతుడు. ట్రంప్‌కు ఆ బలం ఎన్నడూ అర్థం కాదు.

### చరిత్రలో అత్యంత చెడ్డ అధ్యక్షుడు..

ట్రంప్ పోప్ లియో-14 తో చేసిన వాగ్వాదం ఆయన సంపూర్ణ వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది. పోప్ ఒక శాంతి దూత. ఆయన ప్రేమను, సహనాన్ని, క్షమాపణను బోధిస్తారు. ట్రంప్ ఒక విభజనకారుడు. ఆయన ద్వేషాన్ని, అసూయను, ఆగ్రహాన్ని విత్తుతారు.. పోప్ తన వ్యాఖ్యలలో ట్రంప్ పేరును కూడా ప్రస్తావించలేదు. ట్రంప్ మాత్రం పోప్‌ను బహిరంగంగా అవమానించారు. డొనాల్డ్ ట్రంప్‌ను ఒక ప్రపంచ విపత్తు.. అమెరికా చరిత్రలో ఇంత చెడ్డ ప్రవర్తన, ఇంత చెడ్డ పేరు తెచ్చుకున్న అధ్యక్షుడు మరొకరు లేరు.. ఆయన హుందాతనం లేని, నోటి దురుసుతనం ఎక్కువైన, అందరినీ తన మాటలతో, చేతులతో బాధపెట్టే ఒక వ్యక్తి.

# హంగామా..ఆర్భాటం లేని తెలుగు హీరోయిన్!



హీరోయిన్లు అయ్యారంటే? వాళ్ల బ్యాక్ గ్రౌండ్ స్ట్రాంగ్ గానే ఉంటుంది. ఆ మాత్రం సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి రారుబిజినెస్ మెన్ కుమార్తెలు..ఆర్మీ ఆఫీసర్ల కూతులు ..రాజకీయ నాయకుల కూతుళ్లు కనిపిస్తుంటారు. దాదాపు అంతా హైఫై ఫ్యామిలీ నుంచి వచ్చిన వారే ఉంటారు. వారి కెరీర్ ఎలా ఉండాలి? అన్నది స్కూల్ డేస్ లోనే డిసైడ్ అయిపోతుంది. అందుకు తగ్గట్టు ప్రణాళిక సిద్ధం చేసుకుని తాము అనుకున్న రంగంవైపు వెళ్తుంటారు.అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన వారంతా దాదాపు గోల్డ్ స్పూన్ అన్నట్లే ఉంటారు. చిన్నప్పటి నుంచి కష్టాలనేవి లేకుండా పెరుగుతారు.

**శ్రీలీల వాళ్లకి భిన్నంగా:**

కార్పోరేట్ స్కూల్స్.. కాలేజీల్లో చదువులు ముగిస్తారు. అటుపై మోడలింగ్, యాడ్స్ అంటూ మెల్లగా సినిమాల్లోకి వస్తారు. నటిగా సక్సెస్ అవుతారా? లేదా? అన్నది తర్వాత సంగతి. హీరోయిన్ గా మ్యాకప్ వేసుకోవడం మాత్రం తప్పనిసరి. దాదాపు నార్త్ సహా సౌత్ లో తమిళ నాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఎక్కువగా కనిపిస్తుంటారు. ఆ ప్రాంతాల నుంచి హీరోయిన్లుగా దిగుమతి అయ్యేవారు..ప్రత్యేకించి నార్త్ నుంచి వచ్చే వారు కాస్త ఆర్భాటంగానే కనిపిస్తారు. కానీ తెలుగు హీరోయిన్ శ్రీలీల మాత్రం అలాంటి వారికి భిన్నం అంటుంది.

**నలుగురిలో కలిసే నటి:**

చిన్నప్పటి నుంచి తాను ఎలాంటి



కష్టాలు.. సమస్యలు..ఇబ్బందులు లేకుండా పెరిగినా? గోల్డ్ స్పూన్ లా ఉండటం మాత్రం తనకు ఎంత మాత్రం నచ్చదంది. చాలా సింపుల్ గా లైఫ్ లీడ్ చేయడం ఇష్టమంది. హంగామా, ఆర్భాటం చేయడం...ఇంగ్లీష్ లో పుట్టి పెరిగిన అమ్మాయిలా రకరకాల స్లాంగ్స్ లో మాట్లాడటం ఇలాంటివి చేయడం తనకు నచ్చవంది. ఇంట్లో సాధారణ తెలుగు అమ్మాయిలా ఉంటానంది. తల్లిదండ్రులతో నడుచుకునే విధానం గానీ...ఇతర కుటుంబ సభ్యులతో మెలిగే విధానం అంతా చాలా సింపుల్ గా ఉంటుందని తెలిపింది.

**శ్రీలీల డౌన్ టూ ఎర్త్:**

చుట్టు పక్కల వారితోనూ..తెలిసిన వారిన ఆప్యాయంగా పలకరిచండం వంటివి చిన్న నాటి నుంచి తనకున్న అలవాటు గా పేర్కొంది. తానేదో సినిమా నటిని అని మూతి బిగించుకుని మూల కూర్చోవడం...బిల్డప్ లు కొట్టడం తనకు అస్సలు అలవాటు లేవంది. తానెంత సరదాగా ఉంటాను అన్నది సోషల్ మీడియాలో తన పోస్ట్ చేసిన వీడియోలు చూస్తే అర్ధమవుతుందని తెలిపింది. శ్రీలీల చెప్పిందంతా అక్షర సత్యం. ఈ తెలుగు నటి ఎంతో డౌటన్ ఎర్త్ ఉంటుంది.




## ప్యారడైజ్ నుంచి కాయదు లోహర్ లుక్ విడుదల




నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయదు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ÷ూఒ÷ఎ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.

# స్వయంభు టీజర్‌కు భారీ స్పందన




టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' ఏప్రిల్ 16న విడుదల కాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.




# థాయ్ అందాల నడుమ నైరా స్కిన్ షో



తెలుగు సినిమా 'ఆ ఒక్కడు'తో 2009లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నైరా బెనర్జీ. మొదటి సినిమా పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయినా కూడా ప్రయత్నాలు ఆపలేదు. తదుపరి ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగు సినిమాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటించింది. కానీ అక్కడ, ఇక్కడ ఆశించిన స్థాయిలో విజయాలను దక్కించుకోలేక పోయింది. రామ్ చరణ్ హీరోగా నటించిన ఆరంజ్ సినిమాలో స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది. అది కూడా ఈమెకు ఆఫర్లు తెచ్చి పెట్టడంలో విఫలం అయింది. తెలుగులో ఈమె చేసిన సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఇప్పటికీ ఈమెకు తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు లేదని చెప్పాలి.

మలయాళం, కన్నడం, తమిళ్ భాషల సినిమాల్లోనూ ఈమెకు ఆఫర్లు వచ్చాయి. కానీ అవేవి ఈమె కెరీర్‌కి టర్న్ తీసుకు రాలేక పోయాయి. దాంతో 2017 నుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. కన్నడంలో ఈమె నటించి పులి సినిమా చివరిది. వెండి తెరకు దూరంగా ఉంటున్న నైరా బెనర్జీ బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చింది. బుల్లి తెరపై ఈమెకు మంచి స్పందన లభించింది. 2019 నుంచి బుల్లి తెరపై ఈమె సందడి కొనసాగుతోంది. హిందీ టీవీ షోలు, రియాల్టీ షో ల్లో ఈమె పాల్గొనడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఉన్నప్పటికీ ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడంతో ఇప్పటి సినిమాల్లో సక్సెస్ దక్కించుకోలేదు. కరోనా సమయం నుంచి సినిమాలకు దూరంగా ఉంటున్న ఈమెకు చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. అయితే సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా థాయ్‌లాండ్‌లో సెయిలింగ్‌కు వెళ్లాను అంటూ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అక్కడి అందాలను పంచుకున్న నైరా తన అందాల విందును చేసింది. నైరా అందాలకు నెటిజన్స్ చూపు తిప్పుకోలేక పోతున్నారు. ఈ మధ్య కాలంలో నైరా బెనర్జీ సోషల్ మీడియాలో ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తోంది. అందమైన పింక్ బికినీలో ఈమె చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందమైన థాయిలాండ్‌లో అంతకు మించిన అందమైన నైరా బెనర్జీ అందాల ఆరబోత ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ఇంత అందంగా ఉంటే ఎలా అమ్మడు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. ఏకంగా ఆరు మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటిది ఇప్పుడు ఈ ఫోటోలతో మరోసారి ఆమె వైరల్ అవుతోంది. నైరా ఇంత అందంగా ఉన్నా సినిమా ఇండస్ట్రీలో రావాల్సిన గుర్తింపు దక్కక పోవడం నిరాశను కలిగిస్తుందని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నాలుగు పదుల వయసుకు చేరువ అవుతున్నా కూడా ఈ అమ్మడి యొక్క అందాల జోరు మాత్రం తగ్గడం లేదు.

## సూపర్ హిట్ ఫ్రాంచైజీ

# హీరోయిన్ బిగ్ ట్విస్ట్..!




బాలీవుడ్‌లో హిట్ సినిమాల ఫ్రాంచైజీల జోరు నడుస్తోంది. ఈ మధ్య కాలంలో పలు ఫ్రాంచైజీ సినిమాలు వచ్చి పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అందుకే ముందు ముందు రాబోతున్న ఫ్రాంచైజీ సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' ఫ్రాంచైజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో డాన్ 3 సినిమా కోసం చాలా కాలంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. డాన్ 2 వచ్చి దశాబ్ద కాలం దాటిన నేపథ్యంలో ఈ ఫ్రాంచైజీలో మూడో పార్ట్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ మధ్య డాన్ 3 అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. డాన్ 3 లో షారుఖ్ ఖాన్ కాకుండా రణ్వీర్ సింగ్ నటించబోతున్నాడు. ఇప్పటికే ఆ విషయమై అధికారిక ప్రకటన వచ్చింది. అయితే సినిమాలో కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్స్ పలువురు కనిపించబోతు న్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. డాన్ 3 సినిమాను ప్రకటించిన సమయంలో రణ్వీర్ సింగ్‌కు జోడీగా ముద్దుగుమ్మ కియారా అద్వానీని ఎంపిక చేయడం జరిగింది. దాదాపు ఏడాది క్రితమే టాక్స్ నడిచాయి. ఆ సమయంలో కియారా అద్వానీ డాన్ 3 లో నటించేందుకు ఆసక్తి కనబర్చింది, అంతే కాకుండా ఆ సినిమా షూటింగ్ కోసం ఎదురు చూస్తున్నట్లు సన్నిహితులతో చెబుతూ ఉండేది. డాన్ 3 షూటింగ్ ప్రారంభంలో జాప్యం జరగడంతో పాటు, కియారా అద్వానీ గర్భవతి కావడంతో సందిగ్ధం నెలకొంది. డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ నటించాలంటే సినిమా మరో ఏడాదిన్నర నుంచి రెండేళ్ల సమయం వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే కియారా అద్వానీ ప్రస్తుతం గర్భవతి కావడంతో, ఆమె బిడ్డకు జన్మనిచ్చి, కొన్నాళ్ల విశ్రాంతి తీసుకునే వరకు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అందుకే కియారా అద్వానీ స్థానంలో మరో హీరోయిన్‌ను ఎంపిక చేసే విషయమై మేకర్స్ చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ స్థానంను కృతి సనన్ భర్తీ చేసే



అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఆరంభం నుంచి ప్రారంభం కాబోతున్న డాన్ 3 షూటింగ్‌కి కియారా అద్వానీ పాల్గొనే అవకాశాలు లేవు. అందుకే ఈ సినిమాలో ఆమెకు బదులుగా బాలీవుడ్‌లో ఈ మధ్య ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ కృతి సనన్ ని ఎంపిక చేయడం జరిగిందని తెలుస్తోంది. ఈమధ్య కాలంలో కియారా అద్వానీ పలు సినిమాలను గర్భం దాల్చడం వల్ల వదులుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాటన్నింటిలో డాన్ 3 ఖచ్చితంగా చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా చెప్పుకోవాలి. వార్ 2 సినిమాతో రాబోతున్న కియారా అద్వానీకి డాన్ 3 మిస్ కావడం కెరీర్‌లోనే బిగ్ పాయింట్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కియారా అద్వానీ 2027 వరకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేవని ఆమె సన్నిహితులు అంటున్నారు. కియారా అద్వానీ మాత్రం ఎప్పుడు రీ ఎంట్రీ అనే విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు.

# 'పుష్ప' జోడీ మరోసారి?



పుష్పరాజ్‌గా అల్లు అర్జున్... శ్రీవల్లిగా రష్మిక కలిసి 'పుష్ప' సినిమాలతో చేసిన సందడి అంతా ఇంతా కాదు. మరొకరిని ఊహించుకోలేం అనేంతగా ఆ పాత్రల్లో ఒదిగిపోయారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకి హైలెట్‌గా నిలిచింది. విజయవంతమైన ఆ జోడీ మరోసారి తెరపై సందడి చేయనున్నట్టు సమాచారం. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో ముగ్గురు కథానాయికలకి చోటుందని సమాచారం. ఓ కథానాయిక దీపికా పదుకొణే ఎంపికయ్యారు. మరో పాత్ర కోసం మృణాల్ ఠాకూర్ దాదాపుగా ఎంపికైనట్టు సమాచారం. మరో కథానాయికగా రష్మిక నటించనున్నట్టు సమాచారం. ఇదివరకు జాన్వీ కపూర్ పేరు వినిపించింది. అయితే చిత్రబృందం రష్మిక మందన్నతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. అన్నీ కుదిరితే ఈ జోడీ మరోసారి తెరపై సందడి చేయడం ఖాయం. అల్లు అర్జున్ - అట్లీ కలయికలో సినిమాపై రోజుకొక ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. హాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరోని ఇందులో ఓ కీలక పాత్ర కోసం సంప్రదించినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న ఈ సినిమాని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

# తమ్ముడు టైటిల్ కోసం నాగార్జున పెద్దమనసు




సినీ పరిశ్రమలో సినిమా టైటిల్స్ మారడం, ఒకరి దగ్గరున్న టైటిల్ మరొకరు తీసుకోవడం చాలా సాధారణ విషయం. ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన టైటిల్‌ను అవసరమైతే రిక్వెస్ట్ ద్వారా లేదా పరస్పర అంగీకారంతో మార్పిడి చేసుకోవడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అలాంటి అరుదైన, ఆసక్తికర సంఘటనల్లో ఒకటి పవన్ కళ్యాణ్ మరియు నాగార్జున మధ్య జరిగిన 'తమ్ముడు' టైటిల్ వ్యవహారం. 'తొలిప్రేమ' భారీ విజయంతో పవన్ కళ్యాణ్ కెరీర్ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఆ వెంటనే దర్శకుడు అరుణ్ ప్రసాద్ తో కలిసి ఆయన చేసిన సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, పవన్‌ను యూత్ ఐకాన్‌గా మరింత బలపరిచింది. ముఖ్యంగా పాటలు, స్టైల్, యాక్షన్, కామెడీ అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'తమ్ముడు' అనే టైటిల్ మొదట నాగార్జున వద్దే ఉంది. ఆయన, హరికృష్ణ కలిసి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ప్లాన్ చేశారు. ఆ కథకు 'తమ్ముడు' అనే టైటిల్‌ను నిర్ణయించి ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ కూడా చేయించారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ సినిమా కోసం నిర్మాత శివ రామకృష్ణ ఆ టైటిల్‌ను నాగార్జునను అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించి 'తమ్ముడు' టైటిల్‌ను ఇచ్చేశారు. తరువాత నాగార్జున తన సినిమాకు 'సీతారామరాజు' అనే టైటిల్ పెట్టుకున్నారు. ఆ చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించింది. ఇదే సమయంలో పవన్ నటించిన 'తమ్ముడు' కూడా భారీ హిట్ అయింది. ఇది టాలీవుడ్‌లోని సానుకూల వాతావరణాన్ని, కళాకారుల మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది.